నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి

బుధవారం | అక్టోబర్ 04, 2023 | www.navatelangana.com

అన్నదానికి హాజరైన ఎంపీ బీబీపాటిల్



నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండల కేంద్రంలో డగే కాంప్లెక్స్ వద్ద గణేష్ మండలి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి జహీరాబాద్ ఎంపీ మద్నూర్ ఉమ్మడి మండల నివాసుడు బి బి పాటిల్ యువకుల ఆహ్వానానికి ముఖ్య అతిథిగా హాజరై విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు ఎంపీని, వెంట వచ్చిన సర్పంచ్ సురేష్‌ను, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బన్సీ పటేల్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు డాక్టర్ బండి వార్ విజయ్ అలాగే వివిధ గ్రామాల సర్పంచులకు ముఖ్య నాయకులకు గణేష్ మండలి యువకులు శాలువలతో ఘనంగా సత్కరించారు. పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం



నవతెలంగాణ-రెంజల్

రెంజల్ మండలం తాడ్‌బిలోలి ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్.. బోధన్ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ అమీర్‌ను మంగళవారం శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. నూతనంగా ఆలయ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన సుధాకర్ రావు ఆయన శాలువతో సన్మానించగా, తిరిగి చైర్మన్‌కు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు భూమా రెడ్డికి ఆయన శాలువాలు కప్పారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ఎండి మౌలానా, నరసయ్య, లింగారెడ్డి, మాజీ చైర్మన్ లింగాల అబ్బన్న, మల్ల సాయిలు, సింగిల్ విండో చైర్మన్ మొయినుద్దీన్, బాబు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్య తీర్చితే దేశం పురోగతి

వైద్యం, రవాణా రంగంలో మెరుగయ్యాం.. వర్చువల్‌గా పలు ప్రారంభోత్సవాలు చేపట్టిన మోడీ



అభివృద్ధి పనులను వర్చువల్‌గా ప్రారంభిస్తున్న ప్రధాని



ప్రధానికి ఆహ్వానం పలుకుతున్న ధన్‌పాల్, ఇతర నేతలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

'గతంలో విద్యుత్ సమస్యలు తీవ్రంగా ఉండేవి. ఇప్పుడు విద్యుత్ సమస్యలు పోవడంతో యువతకు, ఉద్యోగులకు, దేశ పురోగతికి ఎంతో తోడ్పడుతుంది. పెద్దపల్లి జిల్లాలో ఫస్ట్ యూనిట్, సెకండ్ యూనిట్‌ను కూడా ఫాస్ట్‌గా పనులకు శ్రీకారం చుడదామని, ఎన్టిపిసిఎల్ ఎన్నో ఉన్నా నేడు ప్రారంభించినది చాలా ఆధునికమైనదని' ప్రధాని మోడీ అన్నారు. తెలంగాణలో ఈ ప్రాజెక్టును ప్రారంభించి పూర్తి చేసి ఇస్తామని అన్నారు. 2016లో తాను స్టార్ట్ చేసిన ప్రాజెక్టు అది కూడా తానే ప్రారంభించినట్టు గుర్తు చేశారు. నిజామాబాద్ నుండి కొన్ని అభివృద్ధి పనులకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్‌గా ప్రారంభించారు. అందులో భాగంగానే సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ ఎన్టిపిసిఎల్ 800 మెగావాట్ల విద్యుత్ కు శంఖుస్థాపన , సిద్దిపేట - సికింద్రాబాద్ నూతన రైల్వే లైన్, ధర్మాబాద్ - మనోహరాబాద్, మహబూబ్ నగర్ - కర్నూల్ నూతన ఎలక్ట్రిసిటీ లైన్‌ను శంకుస్థాపన చేశారు.

నిజామాబాద్ పర్యటనకు విచ్చేసిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా ప్రధాని మంగళవారం మధ్యాహ్నం 3.55 గంటలకు నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (న్యూ కలెక్టరేట్)కు చేరుకున్నారు. హెలిప్యాడ్ వద్ద రాష్ట్ర గవర్నర్ తమిళిసై, రాష్ట్ర ప్రభుత్వం తరపున రోడ్లు-భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ప్రధానికి బొకేలు అందించి స్వాగతం పలికారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎంపీ అరవింద్, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఐ.జీ చంద్రశేఖర్ రెడ్డి, పోలీస్ కమిషనర్ సత్యనారాయణ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణగుప్త, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు ప్రధానికి సాదర స్వాగతం పలికారు. ప్రారంభోత్సవాల అనంతరం బీజేపీ

బీఆర్ఎస్, కాంగ్రెస్‌వి తెరవెనుక నాటకాలు

- ఎన్‌డీఏలోకి బీఆర్ఎస్ ఎంట్రన్స్‌ను తిరస్కరించాం
- కాంగ్రెస్‌ది ఓట్లు కొనుక్కునే కాంట్రాక్ట్ పార్టీ
- పసుపు బోర్డుతో పసుపు రైతుల అభివృద్ధి
- బీజేపీ జనగర్జన సభలో మోడీ



నవతెలంగాణ-నిజామాబాద్(నవీపేట్)

'కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు కేసీఆర్ ఖజానా అందించాడు. అది 100 శాతం నిజం. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు కేసీఆర్, ఓవైసీలు కృషి చేశారు. ఎలాగైనా ఓట్లు కొనే కాంట్రాక్టుకు తెర వెనుక ఉండి సహకరించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలవి తెరవెనుక నాటకాలని' ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం చేపట్టి జాతికి అంకితం చేశారు. అనంతరం జీజీ కాలేజీ గ్రౌండ్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ప్రధాని మోడీ ప్రసంగించారు. ఈ బహిరంగ సభలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ ధర్మపురి అరవింద్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్, డీకే అరుణ, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణగుప్త, బీజేపీ జిల్లా అధ్యక్షులు బస్వ లక్ష్మీనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

వివరాలు మెయిన్‌లో..

అవినీతి బయటకు వస్తదనే

- ప్రాజెక్టుల డీపీఆర్ సమర్పించలే
- పసుపు బోర్డు ఆరంభమే : ఎంపీ అరవింద్



నవతెలంగాణ-కంఠేశ్వర్

ఎంపీ అరవింద్ మాట్లాడుతూ..మోడీ సభకు పసుపు రైతులు స్వచ్ఛందంగా తరలి వచ్చారు. ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను మోడీ నెరవేర్చారు, ప్రధానికి పాదాభివందనం ధన్యవాదాలు తెలియజేశారు. దశాబ్దాలుగా రైతులు పసుపు బోర్డు కోసం పోరాటం చేస్తున్నారు. బోర్డు రాదని పింకీ కుక్కలు ప్రచారం చేశారు. బోర్డు ఏర్పాటుతో నా లక్ష్యం నెరవేరలేదు, ఇది ఆరంభం మాత్రమే అని తెలిపారు. ముందుంది ముసళ్ళ పండగ అని, మోడీ గురించి మాట్లాడే అర్హత కేటీఆర్ కు ఉందా అని ప్రశ్నించారు. జాతీయ హోదా కోరుతున్న బీఆర్ఎస్ పాలమూరు, కాళేశ్వరం డీపీఆర్‌లు ఇంకా సమర్పించలేదు. కల్వకుంట్ల కుటుంబం అవినీతి అక్రమాలు బయట పడతాయని భయం అని తెలియజేశారు. ఉత్తర తెలంగాణ పసుపు రైతుల భవిష్యత్తు బాగుంటుందని అందుకే జాతీయ స్థాయిలో పసుపు బోర్డును తెలంగాణలో ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. బీడీ కార్మికులు, గల్ఫ్ కార్మికులకు బీజేపీ అండగా ఉంటుంది. అలాగే చెరుకు రైతుల సమస్యలు పరిష్కరిస్తాం అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేంద్రం ఎయిర్ పోర్టు మంజూరు చేసినా రాష్ట్రం భూములు ఇవ్వడం లేద అని ఎద్దేవా చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే బిజెపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి చాలా ఉంది. కానీ బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఎక్కడ కనిపిస్తుంది అని ప్రశ్నించారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే బీఆర్ఎస్‌కు వేసినట్టే

- కిషన్‌రెడ్డి



నవతెలంగాణ-కంఠేశ్వర్

బహిరంగ సభలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని దశాబ్దాల కలను దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నెరవేర్చాలని అందుకే తెలంగాణలో పసుపు బోర్డు అనేక ఏళ్ల కళ నెరవేర్చారని అన్నారు. అందుకు రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. మోడీ నాయకత్వంలో తెలంగాణలో అభివృద్ధి కార్యక్రమాలు చాలా జరిగాయని వాటిని ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. తెలంగాణ ప్రజలు బీజేపీ పాలన కోరుకుంటున్నారని కాంగ్రెస్‌కు ఓటేస్తే బీఆర్ఎస్‌కు వేసినట్లే అని ఆరోపించారు. ఈ రెండు పార్టీ లు ప్రజా వ్యతిరేక పార్టీ లు వీరికి కేసీఆర్ ప్రభుత్వానికి చరమగీతం పాడాల్సిన సమయం వచ్చిందన్నారు. కాబట్టి మోడీ నాయకత్వంలో ప్రజలు ముందుకు సాగాలని ఈ సందర్భంగా తెలిపారు.

బీఆర్ఎస్ కో హటావో.. భాజపా కో జితావో : డీకే అరుణ



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రాష్ట్రాన్ని రక్షించుకోవడానికి అన్ని వర్గాల వారు బీఆర్ఎస్ కేసీఆర్ హటావో.. భాజపా కో జితావో.. తెలంగాణ బచావో నినాదంతో ముందుకు సాగాలని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. నిజామాబాద్ గిరిరాజ్ కళాశాలలో నిర్వహించిన బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ పసుపు రైతుల దశాబ్దాల కల నెరవేరేలా ప్రధాని మోదీ పాలమూరు సభలో పసుపు బోర్డు ప్రకటన చేశారని, ఉత్తర తెలంగాణ రైతులకు ప్రయోజనం చేకూరుతోందని అన్నారు. ములుగు జిల్లాలో గిరిజన యూనివర్శిటీని మోదీ ప్రకటించారని గుర్తుచేశారు. 9 ఏళ్లుగా యూనివర్శిటీకి స్థలం కేటాయించకుండా కేసీఆర్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు. సమ్మక్క సారక్క పేరుతో గిరిజన యూనివర్శిటీని ఏర్పాటు చేసినందుకు ప్రధాని మోదీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలిపి, మహిళలకు రాజకీయాల్లో మరింత అవకాశం కల్పించిన ఘనత మోదీకి దక్కుతుందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి మహిళా బిల్లుకు ఆమోదం తెలిపినందుకు ఎప్పటికీ మహిళలు రుణపడి ఉంటారని తెలిపారు.

కరోనా మహమ్మారితో ప్రజలందరూ భయాందోళనకు గురవుతున్న సమయంలో మోదీ బయటికి వచ్చి దేశ ప్రజలకు మానసిక ధైర్యం కల్పించారని, కేసీఆర్ ఏనాడైనా ధైర్యం చెప్పావా అని ప్రశ్నించారు. వైద్యరంగంలో నిపుణులను ప్రోత్సహించి కరోనా టీకాలను ఉచితంగా ప్రజలందరికి అందించారన్నారు. ఏనాడూ ప్రజలను చైతన్యపర్చని కేసీఆర్.. టీకాలు తానే ఇచ్చినట్లు ప్రచారం చేసుకుంటున్నారని ఆరోపించారు.

బతుకమ్మ చీరల పంపిణీపై నేడు రేషన్ డీలర్లుతో సమావేశం

నవతెలంగాణ-బిచ్కుంద

నవరాత్రులు, బతకమ్మ పండుగ పురస్కరించుకొని ఆడపడుచులకు ప్రభుత్వం పంపిణీ చేయనున్న బతుకమ్మ చీరలను పారదర్శకంగా పంపిణీ చేయడానికి నేడు బిచ్కుంద మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 12 గంటలకు మండలంలోని రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ లక్ష్మణ్ మంగళవారం తెలిపారు. మండలంలోని 25 డీలర్ల పరిధిలో మొత్తం 17,275 బతుకమ్మ చీరలకు గాను ప్రస్తుతం 8,250 బతుకమ్మ చీరలు అందుబాటులో ఉన్నాయని, మిగిలిన బతుకమ్మ చీరలు రెండు రోజుల్లో వస్తున్నట్లు తెలిపారు. రేషన్ డీలర్లు అశ్రద్ధ వహించకుండా సరైన సమయానికి ఎంపీడీవో కార్యాలయానికి చేరుకోవాలని సూచించారు. కళ్యాణ లక్ష్మి చెక్కులు 53, షాదీ ముబారక్ చెక్కులు 17, ఈబీసీ 2, ఎస్టి 6, ఎస్సీలకు 10, మొత్తం 88 కళ్యాణ లక్ష్మి చెక్కులు వచ్చాయని త్వరలో ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని తహసిల్దార్ తెలిపారు. ఎంపీఓ మహబూబ్, ఏపిఎం నాగరాజు, కార్యదర్శి హనుమంతరావు ఉన్నారు.

వికలాంగులకు ఉచిత విద్యుత్, ప్రయాణ సౌకర్యం కల్పించాలి

నవతెలంగాణ-బోధన్

వికలాంగుల గృహాలకు ఉచిత విద్యుత్, ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని ఎన్.పీ.ఆర్.డీ.జిల్లా కార్యదర్శి కవిత అన్నారు. మంగళవారం బోధన్ పట్టణంలో చలో హైదరాబాద్ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులకు 25 వేల ప్రత్యేక అలవేన్స్ చెల్లించాలని, పెన్షన్ నెలకు 10,000/-రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. వికలాంగుల డిమాండ్ల సాధనకు అక్టోబర్ 9వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు కవిత, జిల్లా ఉపాధ్యక్షులు జి రాములు, పెరిక రాములు, ఎం గంగాధర్ , గోపాల్ గౌడ్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

మోడీ సభకు తరలిన నాయకులు

నవతెలంగాణ-ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని పలు గ్రామాల నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు సభకు తరలివెళ్లారు. బీజేవైఎం ఎడపల్లి మండల యువమోర్చా అధ్యక్షులు బర్దిపూర్ ప్రవీణ్, దేవేందర్ ఆధ్వర్యంలో తరలివెళ్లారు. బోధన్ నియోజకవర్గ కన్వీనర్ శ్రీధర్,రెడ్డి, పోచరం సర్పంచ్ కోలా ఇంద్రకరణ్, గ్రామాల ప్రజాపతినిధులు మహిళలు సభకు తరలివెళ్లారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-రెంజల్

రెంజల్ మండలం కూనేపల్లి గ్రామంలో మంగళవారం సీఎం సహాయ నిధి చెక్కులను బాధితులకు అందజేసినట్టు ఉప సర్పంచ్ మల్లేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగం, రాజేశ్వర్, గ్రామ కార్యదర్శి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయుడికి సన్మానం

నవతెలంగాణ-రెంజల్

రెంజల్ మండలం సాటాపూర్ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ డికంపల్లి బదిలీ కావడంతో ఆయనకు సర్పంచ్ వికార్ పాషా శాలువ కప్పి పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి కమిటీ చైర్మన్ సంతోష్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు భూమేష్, టిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు హాజీ ఖాన్, పత్రి సురేష్, నరేష్, జాడి సాయిలు, ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి

- ఎమ్మెల్యే హన్మంత్ షిండే



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-పిట్లం

సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్ర సమగ్ర అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే హన్మంత్ షిండే అన్నారు. మంగళవారం మండలంలోని గ్రామాలలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పాఠశాలలు, రోడ్లు , బ్రిడ్జి , బిటి రోడ్ల సమగ్ర అభివృద్ధికి గాను కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారని అన్నారు. ఒక కోటి 30 లక్షల వ్యయంతో నిర్మించనున్న కంబాపూర్ నుండి జంబిగిటి రోడ్డు కు శంకుస్థాపన చేశారు. ఒక కోటి 15 లక్షల వ్యయంతో నిర్మించనున్న మార్దండ నుండి అంతర్గావ్ బీటీ రోడ్ కు ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. తిమ్మా నగర్ ప్రాథమిక పాఠశాల అదనపు తరగతి గదుల నిర్మాణమునకు 67 .50 లక్షల వ్యయంతో నిర్మాణము చేపట్టిన పాఠశాలను ప్రారంభించారు. 3 కోట్ల 28 లక్షలతో వ్యయముతో చేపట్టనున్న కాకి వాగు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణమునకు శంకుస్థాపన చేశారు. ఒక కోటి 82 లక్షల వ్యయంతో మండల కేంద్రం నుండి కల్హేర్ బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మండల కేంద్ర బాలుర ఉన్నత పాఠశాలలో ఒక కోటి 18 లక్షల వ్యయంతో నిర్మాణము చేపట్టిన అదనపు గదులను ప్రారంభించారు. 8 కోట్లతో పిట్లం నుండి బాన్సువాడ రహదారిలో మిగిలిన బీటీ రోడ్డు నిర్మాణం పనులకు , 90 లక్షల వ్యయము తో నిర్మించనున్న ఆర్ అండ్ బి రోడ్డు నుండి పోతిరెడ్డిపల్లి బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. చిన్న కొడప్ గల్ ఉన్నత పాఠశాలలో 68 .82 లక్షలు రాంపూర్ ఉన్నత పాఠశాలలో 53 . 85 లక్షల వ్యయంతో నిర్మాణము చేపట్టిన అదనపు తరగతి గదులను ప్రారంభించారు. 17 . 50 లక్షల జయముతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల తరగతి గదలను ప్రారంభించారు. 10 కోట్ల వ్యయముతో నిర్మించనున్న గౌరారం నుండి బండపల్లి బిటి రోడ్డు అండ్ గౌరారం తండా సెంట్రల్ లైటింగ్ పనులకు శంకుస్థాపన చేశారు. మండల కేంద్రంలో 12 కోట్లతో నిర్మాణం చేపట్టనున్న సెంట్రల్ లైటింగ్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సింగిల్ విండో చైర్మన్లు, అనుబంధ సంస్థల అధ్యక్ష కార్యదర్శులు , శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

ఈ- పంచాయతీ ఆపరేటర్‌ల సమస్యలు పరిష్కరించాలి



సమ్మెలో పాల్గొన్న ఆపరేటర్లు

నవతెలంగాణ-బోధన్

గ్రామ పంచాయతీలలో ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లుగా పనిచేస్తున్న తమ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరుతూ బోధన్ డివిజన్ కంప్యూటర్ ఆపరేటర్లు మంగళవారం ఎంపీడీఓ కార్యాలయం వద్ద సమ్మె చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేటికీ 5 రోజులుగా జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ (ఈ-పంచాయతీ), ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు శాంతియుత సమ్మె చేస్తున్నట్లు వారు తెలిపారు. జిల్లా స్థాయిలో పని చేస్తున్న ప్రాజెక్ట్ మేనేజర్లకు పే స్కేల్ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ అమలు చేసి ప్రత్యేక గ్రాంట్ ద్వారా వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, మహిళా ఉద్యోగులకు వేతనముతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరి చేయాలని, ఆరోగ్య భీమా కల్పించి, ఆరోగ్య భద్రతను కల్పించాలని, మృతి చెందిన ఉద్యోగుల కుటుం బంలో ఒకరికి కారుణ్య నియామకం క్రింద ఉద్యోగం కల్పించి, కుటుంబాలను ఆదుకోవాలని, రాష్ట్ర ప్రభు త్వం ఉద్యోగులకు కల్పించే అన్నీ వసతులను, సహకారములను వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మె శిబిరంలో నిజామాబాద్ జిల్లా టెక్నికల్ వింగ్ బోధన్ డివిజన్ ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు సురేష్, రియాజ్, రవి, కార్తిక్, ప్రవీణ్, శంకర్, గౌతమీ, శ్వేత , విజయ, బబిత తదితరులు పాల్గొన్నారు.

చప్పగ సాగిన సభ

- మోడీ ప్రసంగిస్తుండగానే వెనుదిరిగిన పలువురు
- ఖాళీగా దర్శనమిచ్చిన కుర్చీలు



ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు



సభ నుంచి బయటకు వస్తున్న పలువురు

నవతెలంగాణ-నిజామాబాద్

బీజేపీ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలో నిర్వహించిన బీజేపీ గర్జన సభ చప్పగా సాగింది. మోడీ షోగా మిగిలింది. అధికారిక కార్యక్రమాలు ప్రారంభించిన అనంతరం ఓపెన్ టాప్ జీప్ మీద మోడీ సభా వేదిక వద్దకు సభ మధ్యలో నుంచి వస్తూ కార్యకర్తల్లో జోష్ నింపారు. ప్రధాని వేదిక మీదకు వచ్చే వరకూ మోడీ మోడీ అంటూ మారుమ్రోగించారు. పలువురు కార్యకర్తలు అత్యుత్సాహం ప్రదర్శించారు. బారీ కేడ్‌లను దూసుకుంటూ వచ్చారు. మీడియా గాలరీలోకి చొచ్చుకు రావడంతో కుర్చునేందుకు విలేకరులకు అవకాశం లేకుండా పోయింది. అయితే మోడీ ప్రసంగం ప్రారంభించగానే.. పలువురు బయటకు దారులు వెతుకుతూ వెళ్లిపోవడం కనిపించింది. మోడీ ప్రసంగిస్తుండగానే.. చాలా మంది వెనుదిరగడం గమనార్హం. కుర్చీలు ఖాళీ గా దర్శనమి చ్చాయి. నీటి సౌకర్యం లేక వచ్చిన వారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బీజేపీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బాటిళ్ళ తెప్పించినా.. సెక్యూరిటీ రీత్యా పోలీసులు అనుమతించలేనట్టు సమాచారం.

గృహబంధాలు.. అరెస్టుల పర్వం

- మోడీ పర్యటన నేపథ్యంలో సీపీఐ(ఎం), ప్రజాసంఘాల నాయకుల ముందస్తు అరెస్ట్
- ఖండించిన ఆ పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు



అరెస్టయిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లాకు నరేంద్ర మోడీ పర్యటనను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి సీపీఐ (ఎం) నాయకులతో పాటు, ప్రజా సంఘాల నాయ కులను, పలువురు అంగన్‌వాడీ టీచర్‌లను పోలీసులు ముందస్తు అరెస్టులు, గృహనిర్బంధం చేశారు. ముందస్తు అరెస్టులను, గృహ నిర్బంధాలను సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు తీవ్రంగా ఖండించారు. అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలన్నారు.

నిజామాబాద్ మూడో టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది మంగళవారం ఉదయాన్నే సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబును గృహనిర్బంధం చేశారు. 6వటౌన్‌లో గోవర్ధన్ జిల్లాలోని మోర్తాడ్ వేల్పూర్ ఏర్గట్ల, మోపాల్, వర్ని, బోధన్, డిచ్‌పల్లి, తదితర మండలాల్లో అంగన్వాడీ ఆశా కార్యకర్తలను ముందస్తు అరెస్టులు చేశారు. ఈ సందర్భంగా రమేశ్‌బాబు మాట్లాడుతూ నాయకుల పర్యటనల సందర్భంగా పోరాడే వారిని నోరుమూయించటం సరైనది కాదని అన్నారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



కామారెడ్డిలో సీఐటీయూ జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్ అరెస్ట్

మహాత్మా బసవేశ్వర విగ్రహ ఏర్పాట్లు పరిశీలన

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో మహాత్మా బసవేశ్వర విగ్రహ ప్రతిష్టాపన కోసం చేపడుతున్న పనులను జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ బుధవారం పరిశీలించారు. మహాత్మా బసవేశ్వర విగ్రహాన్ని శనివారం నాడు పంపించే ఏర్పాటు చేస్తానని బీబీ పాటిల్ నిర్వాహకులకు తెలిపారు. ఆయన వెంట స్థానిక సర్పంచ్ సురేష్ ఉపసర్పంచ్, విట్టల్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బన్సీ పటేల్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు డాక్టర్ బండి వార్ విజయ్, లింగాయత్ సమాజ్ నాయకులు పాల్గొన్నారు.

సభకు తరలిన నాయకులు

నవతెలంగాణ-నిజాంసాగర్

నిజం సాగర్ మండల కేంద్రంలోని వివిధ గ్రామాల నుండి బీజేపీ నాయకులు, కార్యకర్తలు నిజామాబాద్ జన గర్జన సభకు తరలివెళ్లారు. కార్యక్రమంలో బాల్ రెడ్డి కుమ్మరి బాలు కురుమ మల్లయ్య బిజెపి కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

ఈ- పంచాయతీ ఆపరేటర్‌ల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-బోధన్

గ్రామ పంచాయతీలలో ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లుగా పనిచేస్తున్న తమ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరుతూ బోధన్ డివిజన్ కంప్యూటర్ ఆపరేటర్లు మంగళవారం ఎంపీడీఓ కార్యాలయం వద్ద సమ్మె చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేటికీ 5 రోజులుగా జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ (ఈ-పంచాయతీ), ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు శాంతియుత సమ్మె చేస్తున్నట్లు వారు తెలిపారు. జిల్లా స్థాయిలో పని చేస్తున్న ప్రాజెక్ట్ మేనేజర్లకు పే స్కేల్ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ అమలు చేసి ప్రత్యేక గ్రాంట్ ద్వారా వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, మహిళా ఉద్యోగులకు వేతనముతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరి చేయాలని, ఆరోగ్య భీమా కల్పించి, ఆరోగ్య భద్రతను కల్పించాలని, మృతి చెందిన ఉద్యోగుల కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకం క్రింద ఉద్యోగం కల్పించి, కుటుంబాలను ఆదుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు కల్పించే అన్నీ వసతులను , సహకారములను వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మె శిబిరంలో నిజామాబాద్ జిల్లా టెక్నికల్ వింగ్ బోధన్ డివిజన్ ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు సురేష్, రియాజ్, రవి, కార్తిక్, ప్రవీణ్, శంకర్, గౌతమీ, శ్వేత , విజయ, బబిత తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టులు సరికాదు

నవతెలంగాణ-మాక్లూర్



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

మండలంలోని కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్టులను ఖండిస్తున్నామని కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింతకుంట రవి ప్రకాష్ తెలిపారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిజామాబాద్ పర్యటనలో భాగంగా వస్తున్న సందర్భంగా మాక్లూర్ మండల కాంగ్రెస్ నాయకులు మోడీ ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని, కాంగ్రెస్ నాయకులు రాస్తారోకో, ధర్నాలు చేయకుండా ముందస్తు అరెస్టు చేయడం సిగ్గుచేటని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ రాజ్ సంఘటన అధ్యక్షులు ఆనుగంటి గంగాధర్‌గౌడ్, ఆర్మూర్ నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయినేని వెంకటేశ్వరావు, మైనారిటీ మండలాధ్యక్షులు ఎస్.డి అలీం, ఓబీసీ జిల్లా జనరల్ సెక్రటరీ పడమటి ప్రవీణ్, జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు పిరిసింగ్, ఆలూర్ యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షులు సిరికొండ మహేష్ ఉన్నారు.

మోడీ బహిరంగ సభకు తరలిన నీల గ్రామస్తులు



మోడీ బహిరంగ సభకు తరలిన గ్రామస్తులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని నీలా గ్రామం నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభకు అత్యధిక సంఖ్యలో మహిళలు, బిజెపి నాయకులు, యువత, బయలుదేరారు. నీల గ్రామం నుంచి బిజెపి నాయకులు ఖ్యాతం యోగేష్, వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ నాగభూషణం, మాజీ ఎంపీటీసీ భూమన్న, రాధాకృష్ణ, శక్తి కేంద్రం ఇంచార్జీలు, బూత్ అధ్యక్షులు, మహిళలు తరలి వెళ్లారు.

గిరిజనుల అభివృద్ధికి కృషి

- తండాలను జీపీలుగా చేసిన ఘనత కేసీఆర్‌దే
- గిరిజనులకు పోడు పట్టాలు అందించిన ఘనత బీఆర్ఎస్‌దే : మంత్రి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ-భీంగల్

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత అప్పటివరకు అభివృద్ధి అంటే తెలియని గిరిజనుల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నాడని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన రూ.2.5కోట్ల ఎస్‌డీఎఫ్ నిధుల ద్వారా తండాలలో నిర్మించే సేవాలాల్, తీజ్ భవనాలకు ప్రొసీడింగ్ కాపీలను గిరిజన శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌తో కలిసి మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలోని సహస్ర ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ దేనని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ తండాలను గ్రామపంచాయతీలుగా మార్చి రూ.20లక్షలతో సొంత భవనాలు నిర్మించి, ప్రతి చిన్న తండాకు డబుల్ రోడ్డు వేయించామన్నారు. అలాగే ఎన్నో ఏళ్లుగా గిరిజనులు ఎదురుచూస్తున్న పోడు భూములకు 5200 ఎకరాలలో రెండువేల మందికి పట్టాలు, అలాగే మానాలలో పోడు పట్టాల గడువు అయిపోయినా 1740 ఎకరాలలో 764 మందికి పట్టాలు అందించామన్నారు. అలాగే 20 ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న తాటి పెల్లి రోడ్డుకు 10కోట్లతో పనులు పూర్తి చేసుకున్నామని తెలిపారు. మరిమడ్ల రోడ్డుకు 20 కోట్లు మంజూరు చేసి పనులు కూడా సగం పూర్తి చేసుకున్నామని మంత్రి తెలియజేశారు. గతంలో గిరిజనులు తాగునీరు లేక విష జ్వరాల బారిన పడుతుండేవారని కానీ ఇప్పుడు ప్రతి తండాకు మిషన్ భగీరథ ద్వారా మంచినీటిని అందించి గిరిజన మహిళల మొహంలో చిరునవ్వు చూస్తున్నామని తెలిపారు. కనుక అభివృద్ధితో ముందుకు వెళుతున్న తమను మరోసారి ఆదరించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కుడిభుజం లాంటి వ్యక్తి ప్రశాంత్‌రెడ్డి బాల్కొండ నియోజకవర్గంలో తన తండ్రి దివంగత సురేందర్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా వేల కోట్లతో అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఇంత అభివృద్ధి చేస్తున్న మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి బంజారాలు మద్దతుగా నిలిచి వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. 67 సంవత్సరాలు పాలించిన ప్రభుత్వాలు చేయని పనులను 9 సంవత్సరాలలోనే చేసి చూపించిన ఘనత కేసీఆర్‌దేనని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం గిరిజన రిజర్వేషన్‌ను 6 నుంచి 10 శాతానికి పెంచడంతో గిరిజనులకు విద్యా ఉద్యోగ అవకాశాలు పెరిగాయని గిరిజన విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చి 188 గిరిజన గురుకులాల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. గిరిజన రిజర్వేషన్ పెంచాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపితే రిజర్వేషన్ పెంచకుండా అడ్డుకుంది బీజేపీయేనని తెలిపారు. 65 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఏం చేసిందో సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణలో నాలుగు వేల పెన్షన్ ఇస్తామని చెబుతున్న రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో 700 మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ ఎన్ని కుట్రలు చేసినా రాష్ట్రంలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమని మంత్రి తెలిపారు. అంతకుముందు మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, సత్యవతి రాథోడ్‌కు గిరిజనులు సాంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి భీంగల్ పట్టణ కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కన్నె ప్రేమలత సురేందర్, జెడ్పీటిసి చౌట్‌పల్లి రవి, టీసీసీబీ వైస్ చైర్మన్ రమేష్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ గుణ్‌వీర్‌రెడ్డి, జిల్లా కోఆప్షన్ మోయిజ్, బీడబ్ల్యుఓ ఆఫీసర్ రసూల్ బి, డా.మధుశేఖర్, బీఆర్ఎస్ నాయకులు, జిల్లా బంజారా సేవా సంఘం అధ్యక్షులు, సర్పంచులు ఎంపీటీసీలు ఇతర మండలాల ఎంపీపీ, జడ్పిటిసిలు, మున్సిపల్ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

5లక్షల చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న ఎస్బిఐ రీజినల్ మేనేజర్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌కు కంప్యూటర్ విద్యకు సంబంధించిన ఉపకరణాల కొనుగోలుకు ఐదులక్షల చెక్కు ఎస్బిఐ రీజినల్ మేనేజర్ అందజేసినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజేష్‌రెడ్డి తెలియజేశారు. మండలంలోని ఎస్బిఐ అర్గుల్ మేనేజర్ సమంత సహకారంతో ఎస్బిఐ నిజామాబాద్-ఏవో, హైదరాబాద్ సర్కిల్ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా 5లక్షల రూపాయల విలువైన కంప్యూటర్ విద్యకు సంబంధించిన ఉపకరణాలను రాజేష్‌కుమార్ సీజీఎం, హైదరాబాద్ సర్కిల్ రీజనల్ మేనేజర్ శ్రీకాంత్ చేతుల మీదుగా పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ రాజేష్‌రెడ్డికి చెక్కు రూపంలో అందజేశారు. ఇందుకు సహకరించిన అర్గుల్ బ్యాంకు మేనేజర్‌కు పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ తరపున ప్రిన్సిపాల్ ధన్యవాదాలు తెలిపారు.

కలిగోట్‌లో ఆరు యూనిట్ల గొర్రెలు పంపిణీ



గొర్రెలను పంపిణీ చేస్తున్న పశువైద్యాధికారి శిరీష

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని కలిగోట్ గ్రామంలో యాదవులకు ఆరు గొర్రెల యూనిట్లను పంపిణీ చేసినట్లు పశువైద్యాధికారి శిరీష తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, పశువైద్య సిబ్బంది యాదవులు తదితరులు పాల్గొన్నారు.

ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

- ఎమ్మెల్యేల ఇండ్ల ముట్టడి

నవతెలంగాణ-కంఠేశ్వర్/బోధన్

ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తొమ్మిదవ రోజు సమ్మెలో భాగంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఇంటి ఎదుట, అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా క్యాంపు కార్యాలయం ఎదుట మంగళవారం ఆందోళన నిర్వహించి, వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈవీఎల్ నారాయణ మాట్లాడుతూ.. ఆశావర్కర్ల సమస్యల పరిష్కారం కోసం శాసనసభ్యులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆశావర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనాన్ని రూ.18వేలు చెల్లించాలని, హెల్త్ కార్డులు, పీఎఫ్ ఈఎస్ఐ లాంటి కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ రాకముందు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని లేకపోతే రాజకీయ పతనం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి మల్యాల గోవర్ధన్, ఆశావర్కర్స్ యూనియన్ నాయకులు రేణుకా, సుకన్య, నాగవేణి, లలిత, వహీదా, శివరంజని తదితరులు పాల్గొన్నారు.

బోధన్ :

ఆశావర్కర్ల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశావర్కర్లు బోధన్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం ముందు మంగళవారం ధర్నా చేపట్టారు. అనంతరం ఆయనను కలుసుకుని ఎమ్మెల్యే షకీల్ ఆమేర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు శంకర్‌గౌడ్ మాట్లాడుతూ.. ఆశావర్కర్ల సమ్మె ప్రారంభమై నేటికీ 9వ రోజుకు చేరినా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. ఆశావర్కర్లను పర్మినెంట్ చేయాలని, ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తొమ్మిది వేల రూపాయలు పారితోషికంగా ఇస్తూ గొప్పలు చెప్పుకుంటుందని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని వేతనాలు ఇస్తున్నామని చెప్పుకోవడం సరియైనది కాదని అన్నారు. తొమ్మిది వేల రూపాయలతో ఒక కుటుంబం ఏ విధంగా గడుస్తుందని ప్రశ్నించారు. అలాగే ఒక వైపు సుప్రీంకోర్టు కనీస వేతనాలు రూ.26,000 ఇవ్వాలని, సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ ఇవ్వాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని ఆదేశించినా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని అమలు చేయకుండా పెడచెవిన పెడుతున్నాయని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు ఆశావర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కరోనా సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సేవ చేస్తే ఆశావర్కర్ల చేత ప్రభుత్వం వెట్టిచాకిరి చేయిస్తుందని అన్నారు. కనీసం ఆశావర్కర్లు చనిపోతే అంత్యక్రియల ఖర్చులకు ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం ఇవ్వడం లేదని అన్నారు. పెన్షన్ గాని రిటైర్మెంట్ బెనిఫిట్స్ గాని ఇవ్వకుండా ఆశావర్కర్ల జీవితాలతో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. ప్రభుత్వం ఆశావర్కర్ల పట్ల తమ బాధ్యతను గుర్తు చేసుకుని సమస్యలను పరిష్కరించాలని, లేనిచో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆశావర్కర్ల యూనియన్ జిల్లా నాయకురాలు రాజమణి, సీఐటీయూ ఉపాధ్యక్షులు జంగం గంగాధర్, సిఐటియు సహాయ కార్యదర్శి నన్నేసాబ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గంగాధర్, ఆశావర్కర్లు దివ్య, విజయ, రాజేశ్వరి, సుధమ్మ, లావణ్య, సవిత, లక్ష్మీప్రసన్న, జాకీరా, కవిత, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.



ఆందోళనలో పాల్గొన్న ఆశావర్కర్లు, వినతి పత్రం అందజేస్తున్న ఆశావర్కర్లు



వినతి పత్రం అందజేస్తున్న ఆశావర్కర్లు

ప్రధానోపాధ్యాయురాలికి సన్మానం



ప్రదానోపాధ్యాయురాలిని సన్మానిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని గోవిందపేట్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాడవేడి పద్మావతి జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు స్వీకరించినందున మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఫతేపూర్ ప్రధానోపాధ్యాయులు వేముల ప్రకాష్ గోవిందపేట్ పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయులు మాదరి సాయన్న మంగళవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లలిత, బావాయి, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోరోజు మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె



నిరవదిక సమ్మె నిర్వహిస్తున్న కార్మికులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నాచౌక్‌లో ఆరవ రోజు నిరవధిక సమ్మె మంగళవారం కొనసాగింది. ఈ సందర్భంగా తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షురాలు చామంతి లక్ష్మి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఆరవ తేదీన అల్పాహారాన్ని లాంచనంగా ప్రారంభించడానికి ప్రణాళిక తయారు చేస్తున్నారని, కానీ ఆ అల్పాహారాన్ని వండే మధ్యాహ్న భోజన నిర్వాహకులు నిరవధిక సమ్మెలో ఉన్నారని ముఖ్యమంత్రి గ్రహించాలని అన్నారు. ప్రభుత్వమే సరుకులను సరఫరా చేసి, కనీస వేతనాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన యూనియన్ నాయకులు సుజాత, శిరీష, సురేందర్‌రెడ్డి, తుకారం, పోశెట్టి, నిరంజన్, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు ప్రారంభం



క్రీడలను ప్రారంభిస్తున్న బాల్కొండ ఎంపీపీ లావణ్య లింగగౌడ్

నవతెలంగాణ-బాల్కొండ

బాల్కొండ జిల్లా పరిషత్ హై స్కూల్ క్రీడా మైదానంలో కోట్నస్వగారి చిన్నయ్య మెమోరియల్ 67వ స్కూల్ గేమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో కబడ్డీ, ఖోఖో అండర్-14, 17 బాలబాలికల టోర్నమెంట్‌ను ముఖ్య అతిథి బాల్కొండ ఎంపీపీ లావణ్య లింగగౌడ్ మంగళవారం ప్రారంభించారు. అనంతరం క్రీడకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓడిన వారు నిరుత్సాహపడకుండా వచ్చే సంవత్సరం గెలుపు కోసం ప్రయత్నం చేయాలన్నారు. గెలిచినవారు ఇంకా మరిన్ని గెలిచేలా ప్రయత్నం చేయాలన్నారు. టోర్నమెంటుకు దాతలైన డాక్టర్ బద్దం రమేష్‌రెడ్డి, డాక్టర్ గౌతమి రెడ్డి మాట్లాడుతూ.. క్రీడాకారులకు భవిష్యత్తులో కూడా మరింత ప్రోత్సాహం అందిస్తామన్నారు. అలాగే జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి సంగీతరావు మాట్లాడుతూ.. ఈ టోర్నమెంటులో 1100 మంది క్రీడాకారులు, 100 మంది అఫీషియల్స్ పాల్గొన్నారు. ఇంత చక్కటి టోర్నమెంట్‌ను నిర్వహించిన రాజ్‌కుమార్ పీడీని ఎస్‌జిఎఫ్ తరపున అభినందించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్, స్కూల్ గేమ్స్ జిల్లా కార్యదర్శి కె.సంగీతరావు, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జైడి రాజ్‌కుమార్, ప్రత్యేక ఆహ్వానితులు జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు వి.ప్రభాకర్‌రెడ్డి, జిల్లా స్కూల్ గేమ్స్ కమిటీ మెంబర్స్ బి.మల్లేష్‌గౌడ్, ప్రేమలత, మర్కంటి గంగామోహన్, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు బి.మల్లేష్‌గౌడ్, గోపిరెడ్డి, రాజేందర్, సుజాత, మునిరాజ్, ఎస్.గంగాధర్, నాగభూషణం, గంగారెడ్డి, శోభ, శ్యామల, కె.నరేంద్రచారి, గంగాధర్, మధు, స్రవంతి, సునీత, స్వప్న, జ్యోతి, నల్లూరి లత తదితరులు పాల్గొన్నారు.

అభినందన..

మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ ఫైనల్ ఖోఖో మ్యాచ్ రెండు టీమ్స్ పరిచయ కార్యక్రమంలో పాల్గొని రెండు జట్లను అభినందిస్తూ మంచి ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు ఎన్నికవ్వాలని కోరారు. పీడీ రాజేందర్, రాజ్‌కుమార్ వ్యాయామ ఉపాధ్యాయులు టీమ్‌ల కోచ్‌లు, స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు ఎంఈఓ వెంట ఉన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండలంలోని మండల కేంద్రంతో పాటు గోజేగావ్ సోమూర్ రాచూర్ గ్రామాల్లో నేడు(బుధవారం) పలు అభివృద్ధి కార్యక్రమాలకు జుక్కల్ ఎమ్మెల్యే హనుమంతు షిండే శంకుస్థాపనలు చేయనున్నట్టు పార్టీ మండల అధ్యక్షులు బస్సీ పటేల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

సభకు తరలిన బీజేపీ శ్రేణులు

నవతెలంగాణ-మద్నూర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన బీజేపీ జన గర్జన సభకు బీజేపీ శ్రేణులు తరలివెళ్లాయి. మద్నూర్ మండలం నుండి 20 బస్సుల్లో బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లినట్లు నాయకులు తెలిపారు. తరలివెళ్లిన వారిలో నాయకులు కృష్ణ పటేల్ తుకారాం చాట్ల హనుమాన్లు కంచిన్ యాదవ్ రావు వీరేశం తూల సంతోష్ బాలకిషన్ ముఖ్య నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు.

బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయుడికి ఘన సన్మానం

నవతెలంగాణ-రెంజల్

రెంజల్ మండలం సాటాపూర్ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ డికంపల్లి బదిలీ కావడంతో ఆయనకు సర్పంచ్ వికార్ పాషా శాలువ కప్పి పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి కమిటీ చైర్మన్ సంతోష్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు భూమేష్, టిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు హాజీ ఖాన్, పత్రి సురేష్, నరేష్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లు ప్రారంభం

నవతెలంగాణ-రెంజల్

రెంజల్ మండలం ధూపల్లి గ్రామంలో మంగళవారం సర్పంచ్ శనిగరం సాయి రెడ్డి సిసి రోడ్డును ప్రారంభించారు. పార్లమెంటు సభ్యుల నిధుల నుంచి నాలుగు లక్షల రూపాయలు మంజూరు కాగా, అట్టి నిధులతో సిసి రోడ్డు పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ ధనుర్ గంగాధర్, మార దేవిదాస్, గంగాధర్, మహబూబ్, కురుమే బక్కయ్య, సుగుణ తదితరులు పాల్గొన్నారు. రెంజల్ మండలం నీల గ్రామంలో మండల ఉపాధ్యక్షులు ఖ్యాతం యోగేష్ సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి నాలుగు లక్షల రూపాయలు మంజూరు కాగా, పార్టీ నిధులతో పనులను ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రామచందర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.



సీసీ రోడ్లను ప్రారంభిస్తున్న మండల ఉపాధ్యక్షుడు ఖ్యాతం యోగేష్

మాజీ సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని నీలా గ్రామంలోని మాజీ సర్పంచ్ లోకం లింబాద్రి కుటుంబాన్ని బోధన్ శాసనసభ్యులు మహమ్మద్ షకీల్ ఆమీర్ మంగళవారం పరామర్శించారు. సోషల్ మీడియా బోధన్ డివిజన్ లోకం శ్రీనివాస్ తండ్రి లోకం లింబాద్రి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని ఆయన స్పష్టం చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భూమారెడ్డి, సీనియర్ నాయకులు గిర్ధవార్ గంగారెడ్డి, రాఘవేందర్, మాజీ సర్పంచులు రఘు, మహమ్మద్ ఈసా, కందకుర్తి ఎంపీటీసీ అసాద్ బేగ్, రెంజల్ సింగిల్‌విండో చైర్మన్ మొయినుద్దీన్, కాశం సాయిలు, రాఘవాచారి, రాంచందర్, టి.అంజయ్య, రాము, సాయగౌడ్, అనిల్, ఆశడి భూమయ్య, బోర్గాం ఉపసర్పంచ్ ఫెరోజ్‌ఉద్దీన్, రవి, గఫర్ బేగ్, కాశీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



మాజీ సర్పంచ్ లోకం లింబాద్రి కుటుంబాన్ని పరామర్శించిన బోధన్ ఎమ్మెల్యే

మహాత్మా బసవేశ్వర విగ్రహ ఏర్పాట్లు పరిశీలన

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో మహాత్మా బసవేశ్వర విగ్రహ ప్రతిష్టాపన కోసం చేపడుతున్న పనులను జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ బుధవారం పరిశీలించారు. మహాత్మా బసవేశ్వర విగ్రహాన్ని శనివారం నాడు పంపించే ఏర్పాటు చేస్తానని బీబీ పాటిల్ నిర్వాహకులకు తెలిపారు. ఆయన వెంట స్థానిక సర్పంచ్ సురేష్ ఉపసర్పంచ్, విట్టల్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బస్సీ పటేల్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు డాక్టర్ బండి వార్ విజయ్, లింగాయత్ సమాజ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మండలానికి 21 తెలంగాణ క్రీడా ప్రాంగణ కిట్లు

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని 19 గ్రామ పంచాయతీలతో పాటు ఘన పూర్, రాధాయిపల్లి కి సంబంధించిన ఇరవై ఒక్క తెలంగాణ క్రీడా ప్రాంగణ కిట్లు మండల పరిషత్ కార్యాలయానికి మంగళవారం చేరుకున్నాయి. క్రీడాకిట్లను ఎంపీపీ దశరథ్ రెడ్డి ఆధ్వర్యంలో పరిశీలించారు. క్రీడాకిట్లను త్వరలో ఆయా గ్రామాలకు అందజేయనున్నట్లు తెలిపారు. పరిశీలించిన వారిలో వైస్ ఎంపీపీ రవీందర్రావు, ఎంపీఓ సవిత రెడ్డి, ఏపీవో ధర్మారెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు పాల మల్లేష్, లింబాద్రి నాయక్ తదితరులు ఉన్నారు.


క్రీడా పరికరాల కిట్లు పరిశీలన

23వ రోజుకు అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె

నవతెలంగాణ-ఆర్మూర్

తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం 23వ రోజుకు చేరుకున్నది. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ కుతాడి ఎల్లయ్య మాట్లాడుతూ.. అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, గ్రాట్యూటీ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, 2018లో అక్టోబర్‌లో కేంద్రం పెంచిన వేతనం అంగన్వాడీ టీచర్లకు రూ.1500, హెల్పర్లకు రూ.750, మినీ హెల్పర్లకు రూ.250 రాష్ట్ర ప్రభుత్వం ఏరియర్స్‌తో సహా చెల్లించాలని, 2017 నుంచి టీఏ, డీఏ ఇంక్రిమెంటు ఇన్చార్జి అలవెన్సు బకాయిలు మొత్తం చెల్లించాలన్నారు. దీనికి సరిపడా బడ్జెట్‌ను వెంటనే రిలీజ్ చేయాలని, ఖాళీ అంగన్వాడీ ఉద్యోగులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సమ్మెకు పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు నరేందర్, ఏరియా అధ్యక్షుడు అనిల్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అధ్యక్షురాలు చంద్రకళ, కార్యదర్శి లక్ష్మి, సునంద, లావణ్య, అరుణ, అరుంధతి అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

మారుమూల గ్రామాల్లోనూ అభివృద్ధి

- అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే హన్మంత్ షిండే
- బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

రాష్ట్రం ప్రభుత్వం విద్య వ్యవస్థ కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్రంలో మారుమూల ప్రాంతాల్లో ఉన్న గ్రామాలు కూడా అభివృద్ధి చెందాలనే సంకల్పంతో అనేక అభివృద్ధి పథకాలు సీఎం కేసీఆర్ చేపడుతున్నారని ఎమ్మెల్యే హన్మంత్ షిండే అన్నారు. మండలంలోని పెద్ద దేవిసింగ్ గ్రామ పంచాయతీ పరిధిలోని సీతారాం తండాలో నిర్మాణం చేసిన నూతన అంగన్వాడీ భవనాన్ని ఎమ్మెల్యే హన్మంత్ షిండే మంగళవారం నాడు స్థానిక ఎంపీపీతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారాం తండా అంగన్వాడీ నూతన భవనం నిర్మాణం కోరారు 13 లక్షలు వెచ్చించి నిర్మాణము చేపట్టినట్లు తెలిపారు. అంగన్‌వాడీ ద్వారా గ్రామంలో ఉన్న బాలింతలకు, గర్భిణులకు, చిన్న పిల్లలకు ప్రతి రోజు పౌష్టికాహారం అందిస్తున్నట్టు తెలిపారు. గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారులు అంగన్‌వాడీ వ్యవస్థను ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాప రెడ్డి, అంగన్‌వాడీ సూపర్ వైజర్ నసీమ, చందర్, కానీరం, పుండలిక్, సొసైటీ చైర్మన్ హన్మంత్ రెడ్డి, మండల ఫోరమ్ సర్పంచ్ అధ్యక్షుడు తిర్మల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

పెద్దకొడప్‌గల్: మండలంలోని పెద్ద దేవిసింగ్ గ్రామ పంచాయతీ పరిధిలోని సీతారాం తండాలో మంగళవారం కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 20 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే హన్మంత్ షిండే కండువాలు వేసి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు సాగుతుందని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి ఎదో ఒక రూపంలో అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. అందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఆకర్షితులై అధికార బి.ఆర్.ఎస్.పార్టీ లోకి చేరికలు పెరుగుతున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాప్ రెడ్డి.మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు తిర్మల్ రెడ్డి, సొసైటీ చైర్మన్ హన్మంత్ రెడ్డి, సర్పంచ్ నానక్ రం, పార్టీ నాయకులు హసరాజ్, చందర్,చిప్ప రమేష్,హన్మంత్ రెడ్డి,కానీరం , పుండలిక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

దుబాయ్‌లో ఉన్న వారికి ఉపాధి కూలి చెల్లింపు


ఉపాధి హామీ ప్రజావేదికలో మాట్లాడుతున్న అధికారులు

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మంగళవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 14 విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజా వేదికలో మండలంలోని యాచారం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి దుబాయిలో పనిచేస్తున్నా. ఆయనకు ఉపాధి డబ్బులు చెల్లిస్తున్నట్టు తేలింది. ఎంపీడీవో ఏపీవో సిఓ సంతకాలు లేకుండానే డబ్బులు డ్రా చేసినట్టు తెలిపారు. యాచారం గ్రామంలో ఒకరికి బదులు మరొకరు పనిచేసే డబ్బులు తీసుకున్నట్లు తెలిపారు. పని ప్రదేశాల్లో బోర్డులు ఏర్పాటు చేయకుండానే డబ్బులు డ్రా చేసినట్లు పేర్కొన్నారు. మాస్టారు వైట్నర్ వాడి దిద్దుబాటు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏపీ డి రామనారాయణ, పిడి సాయన్న, ఎంపీడీవో లక్ష్మి, ఏపీవో మధు, వివిధ గ్రామాల సర్పంచులు కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు సామాజిక తనిఖీ బృందాలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం


ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని పోసాని పేట్, రామారెడ్డి గ్రామాల్లో నా రెడ్డి స్వచ్ఛంద సంస్థ ద్వారా మంగళవారం బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం, బియ్యం అందజేశారు. రామార్డ్డి కి చెందిన కాంగ్రెస్ కార్యకర్త బంటు రాజేశ్వర్ ఆత్మహత్య చేసుకొని మృతిచెందగా, బాధిత కుటుంబానికి రూ 3000, 50 కేజీల బియ్యం, పోసానిపేటలో మెలిగ రవి మృతి చెందగా వారి కుటుంబానికి ఆర్థిక సాయంతో పాటు 50 కేజీల బియ్యాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పోసానిపేట సర్పంచ్ గిరెడ్డి మహేందర్ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో నమాల రవి,బిపేట నర్సింలు,చింతకుంట కిషన్, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

- ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్

నవతెలంగాణ-భిక్కనూర్

గ్రామాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గంప గోవర్ధన్ తెలిపారు. బస్వాపూర్, ఇస్సన్నపల్లి గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. ప్రతి గ్రామంలో మురికి కాలువలు, సిమెంట్ రోడ్లు నిర్మించనున్నట్టు తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమానికి ఎన్నో పథకాలను అమలు చేస్తున్నామని, ఇల్లు లేని నిరుపేదలకు రెండు పడకల గదులు నిర్మించి ఇవ్వనున్నట్టు తెలిపారు. స్థలం ఉన్న వారికి మూడు లక్షలు గృహలక్ష్మి పథకం కింద అందజేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాల్ రెడ్డి, జడ్పిటిసి పద్మ నాగభూషణం గౌడ్, మండల వైస్ ఎంపీపీ యాదగిరి, ఆయా గ్రామాల సర్పంచులు, మంజుల మల్లారెడ్డి, గుడిసె రాములు, మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంత్ రెడ్డి, వైస్ చైర్మన్ రాజమౌళి, మండల రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ రామచంద్రం, సిద్ధి రామేశ్వర ఆలయ కమిటీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ లింగాల కృష్ణ గౌడ్, సిద్ధిరాములు, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


రిబ్బన్ కట్ చేస్తున్న విప్

గ్రంథాలయానికి కుర్చీల వితరణ


కుర్చీలు అందజేస్తున్న ప్రతినిధులు

నవతెలంగాణ-రామారెడ్డి

రామారెడ్డి మండల కేంద్రంలోని గ్రంథాలయానికి మంగళవారం యూనిఫామ్ ఫోర్స్ సిండికేట్ ఆధ్వర్యంలో 10 కుర్చీలను సర్పంచ్ సంజీవ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. యూనిఫామ్ ఫోర్ సిండికేట్ ఆధ్వర్యంలో గ్రామంలోని యువతకు ఆర్మీ సిఆర్పిఎఫ్, పోలీస్ రిక్రూట్మెంట్ లో మైదానంలో, రాత పరీక్షల్లో మెలుకువలు నేర్పనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దోమల శ్రీధర్, యూనిఫామ్ ఫోర్స్ సిండికేట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ నుంచి బరిలో మాజీ ఎంపీపీ

నవతెలంగాణ-మద్నూర్

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కామారెడ్డి జిల్లాలోని జుక్కల్ ఎస్సీ రిజర్వుడ్ స్థానం నుంచి బీఎస్పీ అభ్యర్థిగా మద్నూర్ మండల మాజీ ఎంపీపీ ప్రజ్ఞకుమార్ పేరు ఖరారు అయింది. బీఎస్పీ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో 20 మంది పేర్లను ప్రకటించగా వాటిలో జుక్కల్ ఎస్సీ రిజర్వుడ్ కానిస్టేన్సీకి మద్నూర్ మండల కేంద్రానికి చెందిన ఏకంబికర్ ప్రజ్ఞా కుమార్ పేరు ఖరారైంది. ప్రజ్ఞ కుమార్ పేరు ఖరారు కావడంతో బిఎస్పి పార్టీ శ్రేణుల్లో హర్షం వ్యక్తం అవుతుంది.


ప్రజ్ఞకుమార్

అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నా..

నవతెలంగాణ-తాడ్వాయి

తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుంచి గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో నిధులు మంజూరు చేస్తూ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నానని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ తెలిపారు. తాడ్వాయి మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. నందివాడలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఒక్కో గ్రామానికి కోట్ల రూపాయల నిధులను సమకూర్చినట్లు తెలిపారు. ప్రతి గ్రామానికి బీటీ రోడ్లు, గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. నందివాడలో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి రూ. 25 లక్షలు బీటి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. మండలంలోని బ్రహ్మాజీ వాడి, బ్రాహ్మణపల్లి, దేవాయిపల్లి,ఎర్ర పహాడ్ ,నందివాడ, దేమికలాన్, కన్కల్ ,కరడ్ పల్లి, కృష్ణాజివాడి, సంగోజువాడి, తాడువాయి గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కౌడి రవి, సదాశివ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పులగం సాయి రెడ్డి, తాడ్వాయి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, డీసీఎంఎస్ డైరెక్టర్ నల్లవెల్లి కపిల్ రెడ్డి బ్రహ్మాజీ వాడి గ్రామ సర్పంచ్ కూరెల్లి జ్యోతి నర్సింలు, ఉపసర్పంచ్ చిన్న గొల్ల రాములు, గ్రామ అధ్యక్షులు రఘుపతిరావు , బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు రమేష్ రావు స్వామి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

23వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె


మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని 52 సెంటర్‌ల అంగన్‌శాడీ టీచర్‌లు, హెల్పర్‌లు చేపట్టిన సమ్మె మంగళవారంతో 52వ రోజుకు చేరింది. మండల సంఘం నాయకురాలు సుమలత, లక్ష్మీ, రాదా మాట్లాడుతూ నాయకులు వస్తున్నారు మద్దతు , సంఘీబావం తెలిపి వెళ్తున్నా ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని మండల జంగ్ మెదలైందని డిమాండ్లను నెరవేర్చే దాకా మా తడాఖా చూపిస్తామని, బెదిరింపులక్కు లొంగేది లేదని అన్నారు. కార్యక్రమంలో మండలంలోని అంగన్ వాడీ టీచర్లు , హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పోటీలకు ఎంపికైన క్రీడాకారిణికి సన్మానం


క్రీడాకారిణిని సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-మాచారెడ్డి

మండలంలోని పరిధిపేట్ గ్రామానికి చెందిన శ్రావ్యా జాతీయ క్రీడా పోటీలకు ఎంపికైనందున శ్రావ్యను మాచారెడ్డి మండల వైస్ ఎంపీపీ జీడిపల్లి నరసింహ రెడ్డి శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయస్థాయిలో సత్తా చాటాలని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి వెంకట్ రాములు సంతోష్ గౌడ్ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

అంగన్‌వాడీల డిమాండ్‌లు నెరవేర్చాలి

మాజీ మంత్రి షబ్బీర్ అలీ

నవతెలంగాణ-దోమకొండ

అంగన్‌వాడీ టీచర్స్, కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కారించాలని మాజీ మంత్రి మహ్మద్ షబ్బీర్ అలీ అన్నారు. దోమకొండ మండల కేంద్రంలో అంగన్ వాడి కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె దీక్షకు మాజీ మంత్రి మహమ్మద్ షబ్బీర్ అలీ వారికి మద్దతు తెలిపి అంగన్వాడీ ఉద్యోగ కార్మికులకు మంగళవారం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి షబ్బీర్ అలీ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించకుంటే, కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపి నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని వారి న్యాయమైన డిమాండ్లను పరిగణలోకి తీసుకొని సమస్యను త్వరగా పరిష్కరించా లన్నారు. అంగన్‌వాడీలకు కనీసవేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రమాద బీమా వర్తింపజేయాలని కోరారు. కరోనా సమయంలో వాళ్ల ధైర్యసాహసాలు ఎప్పటికీ మరువలేమని, ఇంట్లో నుంచి ఎవరూ బయటకు రాని సమయంలో అంగన్‌వాడీలు ఇంటింటికీ వెళ్లి సర్వే చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ధనిక రాష్ట్రమని సీఎం కెసిఆర్ గొప్పలు చెపుతున్నారని, కార్మికుల పట్ల ఇంత నిర్లక్ష్యం ఎందుకు వహిస్తున్నారని ప్రశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్రబోయిన స్వామి, మండల అధ్యక్షులు అనంత రెడ్డి, నాయకులు రామ స్వామి గౌడ్, మహమ్మద్, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


అంగన్‌వాడీలకు అన్నదానం చేస్తున్న మాజీ మంత్రి


జుక్కల్‌లో..

ఆశా వర్కర్ల సమ్మెకు కాంగ్రెస్ మద్దతు

జుక్కల్ : మండలంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు గత తొమ్మిది రోజులుగా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతు చేస్తున్న సమ్మెకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గడుగు గంగాధర్ మంగళవారం సమ్మె శిబిరానికి సందర్శించి సంఘీబావం తెలిపారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ ఆశాలకు వెట్టిచాకిరి చేయించి వారికి సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా కల్లబొల్లి మాటలు ప్రభుత్వం చెప్పి నేటికి నేరవేర్చక పోవడం సిగ్గుచేటని, తాము ఆశాల సమ్మెకు పూర్తిస్థాయిలో మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు పెద్దఎడ్గి సర్పంచ్ అస్పత్ వార్ వినోద్, మాజీ ఎంపిటిసి ఇమ్రాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలను ధరించి ఉపాధ్యాయుల నిరసన


నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

నవతెలంగాణ-మాచారెడ్డి

మాచారెడ్డి మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఉడుత భక్తిగా ఐదు శాతం ఐఆర్ ప్రకటించడం దారుణమని అన్నారు. పెండింగ్‌లో ఉన్న రెండు డిఏ బకాయిలను చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం దృష్టిసరించాలని కోరారు

యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-తాడ్వాయి

తాడ్వాయి మండలం చందాపూర్ గ్రామంలో మంగళవారం గ్రామ శివారులో ఓ యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తాడువాయి ఎస్సై ఆంజనేయులు తెలిపారు. గ్రామానికి చెందిన అల్లూరి నర్సారెడ్డి (36) అనే యువకుడు గత కొంత కాలం నుంచి తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతున్నాడని, కడుపునొప్పి బాధ భరించలేక గ్రామ శివారులోని వరి చేను వద్దకు వెళ్లి అక్కడే చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఉదయం ఇంట్లో చేనుకు వెళ్లి వస్తానని చెప్పి తిరిగి ఇంటికి రాలేదు. చాలా సమయమైనా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చేను వద్దకు వెళ్లి చూడగా అక్కడ ఉరివేసుకొని కనిపించాడు. ఈ విషయమై భార్య సౌజన్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు మృతుడికి భార్య సౌజన్య, ఒక కుమార్తె ఉన్నారు.

గొల్లపల్లిలో గణేష్ శోభయాత్ర

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని గొల్లపల్లిలో గణేష్ శోభాయాత్ర మంగళవారం ఘనంగా నిర్వహించారు. గణేష్ మండప నిర్వాహకులు 15 రోజులు ప్రత్యేక పూజలు నిర్వహించి, డప్పు వాయిద్యాల మధ్య, యువకుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాల మధ్య గణేష్ నిమజ్జనాన్ని ఊర చెరువులో నిర్వహించారు. గ్రామంలోని 10 గణేష్ మండపాల్లో ప్రత్యేక పూజలను చేసిన లడ్డూలను వేలంపాట వేయగా రూ. 311001 వచ్చినట్లు మండప నిర్వాహకులు తెలిపారు.

నేటి నుంచి బతుకమ్మ చీరల పంపిణీ

నవతెలంగాణ-సదాశివనగర్/రామారెడ్డి

మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం బతుకమ్మ చీరలు ప్రతి గ్రామపంచాయతీలో పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీవో లక్ష్మి తెలిపారు. ప్రతి మహిళ బతుకమ్మ చీరలను స్వీకరించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

రామారెడ్డి : మండలంలోని రైతు వేదికకు మంగళవారం మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన బతుకమ్మ చీరలు చేరుకున్నాయి. మండలంలో 14 వేల 109 చీరలు అవసరం ఉండగా, 10వేల 3 65 చీరలు మండల కేంద్రానికి వచ్చాయని, మిగతా చీరలు త్వరలో రానున్నట్లు ఐకెపి మండల అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు.

పోసానిపేట్ సబ్‌స్టేషన్ సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని పలు విద్యుత్ సబ్‌స్టేషన్‌లో నెలకొన్న సమస్యలపై గతంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల, ప్రజల పక్షాన నిలబడి కొట్లాడినమని జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోసాని పేట్ సబ్‌స్టేషన్‌లో బ్రేక్ డౌన్, గేటుతోపాటు పలు సమస్యలపై గతంలోని అధికారులకు, పలు సమావేశాల్లో సూచించారని, అయినా ఎన్నికలు వస్తున్నాయని సమస్యలు పరిష్కారం కోసం మంజూరు ను మాత్రమే చూయిస్తూ రాజకీయం చేయటం కాదని, వెంటనే పనులు ప్రారంభించి, రైతులకు, ప్రజలకు విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు.

ఐదు శాతం ఐఆర్‌ను నిరసిద్దాం

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఐదు శాతం ఐ ఆర్ ను నిరసిద్దామని, అక్టోబర్ 5వ తేదీ గురువారం నూతన కలెక్టరేట్ ఎదుట జరిగే నిరసన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఇప్పుడు మనం ప్రశ్నించకపోతే మరొకసారి అవకాశం రాదని ముష్టి వేసినట్లు ఐ ఆర్ ను ఇచ్చారని జిల్లా గౌరవ అధ్యక్షులు దత్తాత్రేయరావు జిల్లా అధ్యక్షులు రామ్మోహన్రావు జిల్లా ప్రధాన కార్యదర్శి మదన్మోహన్ అసోసియేట్ ప్రెసిడెంట్ సుదర్శన్ ఇతర కార్యవర్గ సభ్యులు మంగళవారం ప్రకటనలో తెలిపారు. 'పెండింగ్ డిఏల ఊసే లేదు. భవిష్యత్తులో భరోసా కలిగించే విధంగా ఫిట్ మెంట్ ఉంటుందని ఆశించలేమని, ఎన్నికలు వస్తున్న ఈ సందర్భంలో మనం కూడా ఓటర్లమే, గెలుపు, ఓటముల నిర్ణయాధికారంలో భాగస్వాములం అని తెలియజేసే విధంగా ప్రభుత్వానికి ఐక్యతను చాటి మన నిరసనను తెలియజేద్దామని పెన్షనర్లతోపాటుగా ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ కలిసి ఐదవ తేదీ ఉదయం 10-30 గంటలకు నూతన కలెక్టరేట్ కు రావాల్సిందిగా ఒక ప్రకటనలో కోరారు.

15 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఎంతో కాలంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు ఎదురుచూస్తున్న పీఆర్సీ కమిటీని ప్రభుత్వం నియమించడం హర్షణీయమని, కానీ మధ్యంతర భృతిని కేవలం 5 శాతం ప్రకటించడం శోచనీయమని, వేతన జీవులు కనీసం 10 నుంచి 15 శాతం ప్రకటిస్తారని ఆశగా ఎదురుచూస్తున్న తరుణంలో ముఖ్యమంత్రి 5శాతం ఐఆర్ ప్రకటిస్తూ ఉత్తర్వులు విడుదల చేయడంతో వేతన జీవులు తీవ్ర నిరాశకు లోనయ్యారని ఎస్టీయూటీఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీకాంత్, ధర్మేందర్ డిమాండ్ తెలిపారు. ప్రభుత్వం పునరాలోచన చేసి 15 శాతానికి తగ్గకుండా మధ్యంతర భృతిని ప్రకటించాలని, అదేవిధంగా పెండింగ్ డీఏలు ప్రకటించాలని కోరారు.

లేని జబ్బులు చూయిస్తున్న ప్రైవేటు హాస్పిటలపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-ఆర్మూర్

లేని జబ్బులు చూయించి ఉన్న డబ్బులను మాయం చేస్తున్న ప్రైవేటు ఆసుపత్రి యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని, వైద్యాన్ని 100శాతం జాతీయం చేయాలని బీవీఎం కార్డు రాష్ట్ర అధ్యక్షులు బట్టు శ్రీధర్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మామిడిపల్లి చౌరస్తాలో గల ఓ హాస్పిటల్ యాజమాన్యం వైద్యులు పేషెంట్లకు తప్పుడు ల్యాబ్ రిపోర్టులను ఇస్తూ వారిని అడ్మిట్ చేసుకొని వేలల్లో లక్షల్లో వసూళ్లకు పాల్పడుతూ.. రియల్ ఎస్టేట్ వ్యాపారంగా అవతారం ఎత్తిన వైద్యులు అదే పేషెంట్ వేరే ఆసుపత్రికి వెళ్లగా ఎలాంటి రోగం లేదని నిర్ధారించడంతో బండారం బయటపడిందని అన్నారు.

మోడీ రాక సందర్భంగా ముందస్తు అరెస్టులు


పలువురు ముందస్తు అరెస్టు

నవతెలంగాణ-బోధన్

ప్రధాని నరేంద్ర మోడీ నిజామాబాద్ జిల్లా పర్యటనకు వస్తుండడంతో పోలీసులు ఆశావర్కర్లను, ఎమ్మార్పీఎస్, విద్యార్థి సంఘం నాయకులను మంగళవారం ముందస్తు అరెస్టులు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిజామాబాద్‌కు రావడం వల్ల జిల్లా ప్రజలకు ఒరిగేదేమీ లేదని అన్నారు. అక్రమ అరెస్టులు చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు పట్టించుకోకుండా ప్రజలను ఎక్కడికక్కడే అణిచివేస్తున్నారని, ప్రజా సమస్యలపై నిలదీస్తే ముందస్తు అరెస్ట్ చేయడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పరిష్కరించాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులకు జీతాలు పెంచాలని, కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు, బోధన్ ఎమ్మార్పీఎస్ కన్వీనర్ గంగాధర్, పిడిఎస్‌యూ కళ్యాణ్, ఆశావర్కర్లు సునీత, రమ, నాగరాణి ఉన్నారు.

రాష్ట్రస్థాయి యోగా పోటీలకు విజయ్ విద్యార్థులు


ప్రశంసాపత్రాలతో విజయ్ విద్యార్థులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి యోగాసన ఛాంపియన్‌షిప్-2023 పోటీలు బాల్కొండలోని కే.సి.ఆర్. ఫంక్షన్‌హాల్‌లో సోమవారం నిర్వహించారు. జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. విజయ్ హైస్కూల్ విద్యార్థులు సాధకులు 8 నుంచి 10 సంవత్సరాల బాలికల విభాగం ఏ. ఆండ్రినా మొదటి స్థానం, ఎమ్.చక్రిక 2వ స్థానం, జి.చెరుబా 3వ స్థానం, ఆర్. 4వ స్థానం, బాలుర విభాగంలో బి.సాయితేజ 2వ స్థానం, ఏ.నిహాల్ 3వ స్థానం, అమోస్ 4వ స్థానం, 10 నుంచి 12 సంవత్సరాల విభాగంలో కె.యశ్వంత్ 2వ స్థానం, 12 నుంచి 14 సంవత్సరాల బాలికల విభాగంలో ఉమైజా అఫీసు మొదటి స్థానం లభించాయి. వరుసగా మొదటి మూడు స్థానాలు గెలిచిన ఏడుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు విజయ్ హైస్కూల్ వ్యవస్థాపకులు డాక్టర్ అమృతలత అభినందించారు.

నూతన పిఆర్ఈఈ బావన్నకు సన్మానం


సన్మానిస్తున్న సిబ్బంది

నవతెలంగాణ-ఆర్మూర్

డివిజనల్ పంచాయతీరాజ్ ఈఈగా ఎస్.బావన్న ఇటీవల ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. పంచాయతీరాజ్ పునర్వ్యవస్థీకరణలో భాగంగా గత మార్చి 22న వచ్చిన శంకర్ జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీర్‌గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించగా, ఇన్చార్జిగా కొనసాగిన బావన్న డివిజన్‌కు నియమితులయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం కార్యాలయ డిప్యూటీ ఈఈ రాజేశ్వర్, సీనియర్ అసిస్టెంట్లు రామారావు, నాగేష్ శర్మ ఏఈఈలు నితీష్, దివ్య పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో టైపిస్ట్ యోగేష్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహా పాదయాత్ర స్వాములకు నవీపేట్‌లో స్వాగతం


స్వాగతం పలుకుతున్న పలువురు

నవతెలంగాణ-నవీపేట్

బాసర నుంచి శబరిమల అయ్యప్ప సన్నిధానానికి మహా పాదయాత్రగా బయలుదేరిన అయ్యప్ప స్వాములకు నవీపేట్ అయ్యప్ప ఆలయ ప్రధాన అర్చకులు శశాంక్ జోషి మంగళవారం స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వాములకు అయ్యప్ప ఆలయంలో సన్మానం చేసి అల్పాహారం అందించారు. కార్యక్రమంలో కాంతం, రవి, బిట్టు, శ్రీనివాస్, నగేష్, రాకేష్, లక్ష్మణ్ రాజ్, ప్రభాకర్, ప్రదీప్, సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

జీజీ కాలేజీ అభివృద్ధికి

100 కోట్లు నిధులు కేటాయించాలి

- నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి
- ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘ నాయకుల డిమాండ్


నవతెలంగాణ-కంఠేశ్వర్

నవతెలంగాణ-కంఠేశ్వర్

జి.జి కాలేజీ అభివృద్ధి కోసం ప్రధాని మోడీ 100 కోట్లు నిధులు కేటాయించాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ప్రధానమంత్రి మోడీ వస్తున్నందున విద్యార్థి సంఘం నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. దీనిని ఎస్ఎఫ్ఐ నాయకులు తీవ్రంగా ఖండించారు. ప్రధానమంత్రి మోడీ నిజామాబాద్ జిల్లా పర్యటనకు వస్తున్నందున ఎస్ఎఫ్ఐ నాయకులు అక్రమంగా అరెస్టు చేయడం అంటే మోడీ ప్రభుత్వానికి ప్రశ్నించే గొంతులంటే భయపడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాచకొండ విగ్నేష్ మాట్లాడుతూ.. గిరిరాజ్ కాలేజీకి వస్తున్న మోడీ జిజి కాలేజ్ అభివృద్ధి కొరకు 100 కోట్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈ జిల్లాకు నవోదయ పాఠశాల ఏర్పాటు చేయాలని అన్నారు. అదేవిధంగా ఫెలోషిప్‌ల విషయంలో తెలంగాణ రాష్ట్రంపై సవతి ప్రేమ చూపడం బాధాకరమని అన్నారు. అదేవిధంగా నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానంతో డ్రాప్ అవుట్స్ పెరిగే అవకాశం ఉందని అనేక నివేదికలు తెలుపుతున్నా పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. విద్యారంగ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్లో 10 శాతం నిధులు కేటాయించమంటే అరకొర నిధులు కేటాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గో బ్యాక్ మోడీ అంటూ నినదించారు. జిజి కళాశాలకు 100 కోట్లు విడుదల చేసి సభను నిర్వహించుకోవాలని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాచకొండ విగ్నేష్, బోడ అనిల్, నగర అధ్యక్ష కార్యదర్శులు వాగ్మరే విశాల్, మహేష్, ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి నాగరాజు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పెద్ది సూరి, సందీప్ తదితరులు ఉన్నారు.

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- భీంగల్ ప్రాజెక్టు ఉపాధ్యక్షురాలు యమున

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి


నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీలు

అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టి, నిరవధిక సమ్మె విరమణకు కృషి చేయాలని అంగన్వాడి టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ భీంగల్ ప్రాజెక్టు ఉపాధ్యక్షురాలు యమున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడి ఉద్యోగుల సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం జేఏసీ నాయకులతో చర్చలు జరపాలన్నారు. మండల కేంద్రంలోని హాసకొత్తూర్ చౌరస్తా వద్ద కొనసాగుతున్న అంగన్వాడి ఉద్యోగుల నిరవధిక సమ్మె మంగళవారంతో 23వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా యమున మాట్లాడుతూ.. అంగన్వాడి ఉద్యోగులు సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. 23 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. అంగన్వాడి ఉద్యోగుల సమ్మె పట్ల ప్రభుత్వం చూపుతున్న అలసత్వం మూలంగా అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు గర్భిణులకు పౌష్టికాహారం అందడం లేదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడీల సేవలు వెలకట్టలేనివని గుర్తు చేశారు. దశాబ్దాలుగా పనిచేస్తున్న అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత, పనికి తగ్గ వేతనం లేదన్నారు. అంగన్వాడీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రతతో పాటు రూ.26 వేల వేతనం అందించాలన్నారు. వివిధ జిల్లాల్లో నాయకులు, అంగన్వాడి ఉద్యోగులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం నిరవధిక సమ్మె చేస్తున్న ఉద్యోగులను తొలగిస్తామని బెదిరించడం సరైన విధానం కాదన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు మంజుల, అంగన్వాడీ టీచర్లు చిలువేరి బాలమణి, మంజుల రాణి, మారుపాక పద్మ, పెదంబులు లావణ్య, మేకల అంజని దేవి, కత్తెరపాక శోభ, చింత సువర్ణ, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

రేపు జాబ్ మేళా

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణ ప్రభుత్వ ఉపాధి కల్పన, శిక్షణ శాఖ, ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా కేంద్రం (ఐ.టి.ఐ), బాలికల కళాశాలలో ఈనెల 5న ఉదయం 11గంటలకు జాబ్‌మేళా నిర్వహించనున్నట్టు (ఐ.టి.ఐ) జిల్లా కన్వీనర్ ఏం.కోటి రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందుకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని ఐటిఐ, డిప్లొమా, ఇంటర్మీడియట్ కోర్సులు పూర్తి చేసి 18 సంవత్సరాలు నిండిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పారిశ్రామిక శిక్షణా కేంద్రాలు ఈ మేళాకు ఎస్ఎస్సి, ఐటిఐ, డిప్లొమా, ఇంటర్మీడియట్ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో ఒరిజినల్స్‌తో పాటు ఒక (1) సెట్టు జిరాక్స్ తీసుకురావాలని తెలిపారు. ఈ మేళాకు ప్రీమియర్ ఎనర్జీ ఫోటో వలటిక్ ప్రైవేటు లిమిటెడ్, హైదరాబాద్ వారు పిట్టర్, ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్ మెకానిక్, డిప్లొమా అభ్యర్థులను ఎంపిక చేసి నెలకు రూ.16,600 భోజనం, ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలు చెల్లిస్తారని విడల్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కంపెనీ వారు ఐటిఐ, డిప్లొమా అభ్యర్థులను ఎంపిక చేసి నెలకు రూ.14,200 ఇచ్చే అవకాశం ఉందని ప్రతినిధులు తెలిపారు. మరిన్ని వివరాలకు 9441784849 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

ఆర్థికంగా ఎదిగితేనే మహిళా సాధికారత సాధ్యం

- ఎంపీపీ లావణ్య లింగాగౌడ్

నవతెలంగాణ-బాల్కొండ


కుట్టుమిషిన్‌లు అందజేస్తున్న ఎంపీపీ

మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని బాల్కొండ ఎంపీపీ లావణ్య లింగాగౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ స్థానిక నాయకులతో కలిసి మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. మైనారిటీ మహిళల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 'కేసీఆర్ క తోఫా ఖవాతీన్ కెలీయే భరోసా' అనే పథకం అమలు చేయడంతో మైనారిటీల సంక్షేమ శాఖ ద్వారా స్వయం ఉపాధి కల్పన కోసం మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్‌లను పంపిణి చేయనున్నట్టు తెలిపారు. ఇంట్లోనే మహిళలకు ఉపాధి కల్పించేలా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సహకారంతో బాల్కొండ మండలానికి చెందిన 72 మంది మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్‌లు అందజేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిడివో సంతోష్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి, నాయకులు లింగాగౌడ్, ఎంఎ షాహిద్, ఎంపీటీసీ సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచ్, ఉప సర్పంచ్‌లు, బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ మండల అధ్యక్షుడు షేక్ వాహాబ్, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఫాయాజ్, నాయకులు షేక్ రహీమోద్దీన్, కన్న పోశెట్టి, ఇష్తేఖరొద్దిన్, మామిడి రాకేష్, మాజరొద్దిన్, రామ్‌రాజ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

5 శాతం కాదు..

25 శాతం తాత్కాలిక భృతిని ప్రకటించాలి

- డీటీఎఫ్

నవతెలంగాణ-ఆర్మూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండవ పిఆర్సికి కమిటీని నియమించి ప్రకటించిన 5శాతం తాత్కాలిక భృతి ఉద్యోగ, ఉపాధ్యాయులను అవమానించే విధంగా ఉందని, ఏకపక్ష నిర్ణయాన్ని సవరించి, నేడున్న ధరల సూచిక అనుగుణంగా 25శాతం తాత్కాలిక భృతిని వెంటనే ప్రకటించాలని డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.శంతన్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యం.బాలయ్య, ఆర్.రాజన్న సంయుక్త ప్రకటనలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ఉమ్మడి రాష్ట్రంలో ఏపీఆర్సీ సందర్భంగా కూడా ఇంత తక్కువ తాత్కాలిక భృతి ప్రకటించలేదని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సందర్భంగా ఉద్యోగ, ఉపాధ్యాయులతో సుదీర్ఘంగా చర్చించి ఉద్యోగుల డిమాండ్ పట్ల సానుకూలత వ్యక్తం చేసి 2013 జనవరి నుంచి అమలయ్యే విధంగా 27శాతం తాత్కాలిక భృతి ఇచ్చిన ఘనత ఆనాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి కిరణ్ కుమార్‌రెడ్డిదని తెలిపారు. కొన్ని ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు ఐదు శాతం తాత్కాలిక భృతిని ఉబ్బి, తబ్బుబ్బై గొప్పగా మెచ్చుకుంటూ తామేదో సాధించామని రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు అంటూ అనుకూలంగా ప్రకటన ఇవ్వడం ఉద్యోగ ఉపాధ్యాయులను విస్మయానికి గురిచేస్తుందని, ఇకనైనా ఉద్యోగ ఉపాధ్యాయుల సంక్షేమం, సమస్యలు సాధన కొరకు పనిచేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఐదు శాతం తాత్కాలిక భృతి ఉద్యోగులను అవమానించడమే

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి


నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

ఐదుశాతం తాత్కాలిక భృతి ఉద్యోగులను అవమానించడమేనని డిటిఎఫ్ నాయకులు రాజన్న అన్నారు. మండలంలోని గాంధీనగర్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండవ పిఆర్సికి కమిటీని నియమించి నిన్నటి రోజు ప్రకటించిన 5శాతం తాత్కాలిక భృతి ఉద్యోగ, ఉపాధ్యాయులను అవమానించే విధంగా ఉందని, ఏకపక్ష నిర్ణయాన్ని సవరించి, నేడు ఉన్న ధరల సూచికకు అనుగుణంగా 25శాతం తాత్కాలిక భృతిని వెంటనే ప్రకటించాలని డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.శంతన్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యం.బాలయ్య, ఆర్.రాజన్న సంయుక్త ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ఉమ్మడి రాష్ట్రంలో ఏపీ ఆర్సి సందర్భంగా కూడా ఇంత తక్కువ తాత్కాలిక భృతి ప్రకటించలేదని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు కిరణ్ కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సందర్భంగా ఉద్యోగ, ఉపాధ్యాయులతో సుదీర్ఘంగా చర్చించి ఉద్యోగుల డిమాండ్ పట్ల సానుకూలత వ్యక్తం చేసి 2013 జనవరి నుంచి అమలయ్యే విధంగా 27శాతం తాత్కాలిక భృతి ఇచ్చిన ఘనత ఆనాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డిదేనని అన్నారు. నేడు దేశంలోనే అత్యంత ధనిక రాష్ట్రమని చెప్పుకుంటున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులతో మాట మాత్రంగానైనా చర్చించకుండా, ఉద్యోగస్తులతో ఫ్రెండ్లీ గవర్నమెంట్ అనే పదానికి అర్థం లేకుండా ఉద్యోగులను, ఉపాధ్యాయులను అవమానించే రీతిలో కేవలం ఐదు శాతం మధ్యంతర భృతిని ఏకపక్షంగా ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. అయితే కొన్ని ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు ఐదు శాతం తాత్కాలిక భృతిని ఉబ్బి, తబ్బుబ్బై గొప్పగా మెచ్చుకుంటూ తామేదో సాధించామని రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు అంటూ అనుకూలంగా ప్రకటన ఇవ్వడం ఉద్యోగ ఉపాధ్యాయులను విస్మయానికి గురిచేస్తుందని పేర్కొన్నారు. ఇకనైనా ఉద్యోగ ఉపాధ్యాయుల సంక్షేమం, సమస్యలు సాధన కొరకు పనిచేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. వెంటనే ముఖ్యమంత్రి స్పందించి ఉద్యోగ ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్న విధంగా 25శాతం తాత్కాలిక భృతిని ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలలో కనీసం రెండు అయినా విడుదల చేయాలని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల బిల్లుల చెల్లింపులకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆర్.రాజన్న, ప్రధాన కార్యదర్శి, డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నిజామాబాద్ జిల్లా శాఖ, ఉపాధ్యాయులు నరసయ్య, సుచిత్ర, సూచితలు పాల్గొన్నారు.

కళల పీఠాధిపతిగా ఆచార్య వి.త్రివేణి

నవతెలంగాణ-డిచ్‌పల్లి


ఉత్తర్వులు అందుకున్న త్రివేణి

తెలంగాణ విశ్వవిద్యాలయంలోని కళల పీఠాధిపతిగా తెలుగు అధ్యయనశాఖ ప్రొఫెసర్ ఆచార్య వంగరి త్రివేణి మంగళవారం నియామకం పొందారు. తెలంగాణ యూనివర్సిటీ ఇంచార్జీ వైస్ ఛాన్సలర్ వాకాటి కరుణ ఆదేశానుసారం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.యాదగిరి కళల పీఠాధిపతి నియామకపత్ర ఉత్తర్వులను ఆచార్య వంగరి త్రివేణికి అందించారు. ఇప్పటి వరకు కళల పీఠాధిపతిగా ఉన్న ఆచార్య పి.కనకయ్య నుంచి ఆచార్య వి.త్రివేణి చార్జ్ తీసుకోనున్నారు. త్రివేణి తెలంగాణ విశ్వవిద్యాలయంలోని తెలుగు అధ్యయనశాఖలో 2007లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నియామకం పొంది అసోసియేట్ ప్రొఫెసర్‌గా ప్రమోషన్ పొందారు. తెలుగు అధ్యయనశాఖకు విభాగాధిపతిగా రెండు పర్యాయాలు పాఠ్యప్రణాళికా సంఘం చైర్మన్‌గా వ్యవహరించారు. తెలంగాణ విశ్వవిద్యాలయానికి ప్రజాసంబంధాల అధికారిగా, సాంస్కృతిక కార్యక్రమాల కో-ఆర్డినేటర్‌గా, యువజన సంక్షేమ అధికారిగా, అదనపు పరీక్షల నియంత్రణాధికారిగా, గ్రంథాలయ నిర్వహణా అధికారిగా తదితర పాలనాపర పదవులు నిర్వర్తించారు. ఈ సందర్భంగా త్రివేణి మాట్లాడుతూ తన పీఠాధిపతి ఉద్యోగ కాలంలో నాణ్యమైన పరిశోధనలు కొనసాగే విధంగా, ప్రామాణికమైన సిద్ధాంత గ్రంథాలు వెలువడే విధంగా బాధ్యత వహిస్తానని అన్నారు. తనను కళల పీఠాధిపతిగా నియమించినందుకు గాను వైస్ ఛాన్సలర్ వాకాటి కరుణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.యాదగిరికి కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి


కాంగ్రెస్‌లో చేరిన పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు

మండలంలోని కోనాపూర్ గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముత్యాల సునీల్ కుమార్ నాయకత్వాన్ని బలపరిచి కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని పార్టీలో చేరిన వారు పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమైందని వారు ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీనీ, ముత్యాల సునీల్ కుమార్‌ను గెలిపించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ.. పథకాల పేరుతో మోచేతికి బెల్లం పెట్టి ప్రజలను వంచనకు గురి చేసినా, బయపెట్టినా ఇప్పుడు చైతన్యవంతం అయ్యారని ఇక బీఆర్ఎస్ దోపిడీ పాలనకు చరమగీతం పాడే సమయం వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరి స్వేచ్ఛ కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ కార్యకర్తలు

నవతెలంగాణ-మోర్తాడ్

మండల కేంద్రానికి చెందిన మైనార్టీ యువకులు పలువురు మంగళవారం సునీల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని మైనార్టీలకు రుణాలు ఇస్తామంటూ ఆశ చూపి మోసం చేయడం బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని అధికార పార్టీ కార్యకర్తలకే రుణాలు ఇస్తూ మైనార్టీలను మోసం చేస్తుందని అన్నారు. అధికార పార్టీ దోపిడీలకు చరమగీతం పాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. నూతనంగా జాయిన్ అయినా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాములు, మైనార్టీ నాయకుడు నజీర్, అశోక్, అజ్మత్ తహత పాల్గొన్నారు.

నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కాంగ్రెస్, ఎమ్మార్పీఎస్, ఎంఐఎం నాయకులు ముందస్తుగా అరెస్టు చేసి వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిజామాబాద్ వస్తున్నందున, ఎలాంటి ఆటంకాలు కలగకుండా ముందస్తుగా విపక్షాల నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు చేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జి.సాయిరెడ్డి, సిహెచ్.రాములు, ఎమ్మెల్ రాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు లక్ష్మీగారి భూమయ్య, బండారి పోశెట్టి, గుర్రాల పోశెట్టి, ఎంఐఎం నాయకులు ఇంతియాజ్‌ను అదుపులోకి తీసుకొని విడిచిపెట్టారు.



అరెస్టయిన నాయకులు

బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ ఏకగ్రీవ తీర్మానం

నవతెలంగాణ-ఆర్మూర్

ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై మండలంలోని రాంపూర్ గ్రామస్తులు బీఆర్ఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతు మంగళవారం ప్రకటించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బంటు దయానంద్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలందరూ ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి సంపూర్ణ మద్దతునిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు. కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



తీర్మానపత్రం అందజేత

సమస్యలు పరిష్కరించాలి

- మంత్రికి ఆశాల వినతి
- మంత్రి ఇంటి ముందు ధర్నా

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చౌట్‌పల్లి, భీంగల్, వేల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఆశా కార్యకర్తలు మంగళవారం వేల్పూర్‌లో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఇంటి ముందు ధర్నా చేశారు. తమ డిమాండ్లను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఆశాలు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు ప్రభుత్వం పనికి తగ్గ వేతనం అందించాలన్నారు. ఆశల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వ నిర్వహించే ప్రతి కార్యక్రమంలో తాము పాల్గొంటున్నప్పటికీ తమపై రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి రాత్రి పగలు తేడా లేకుండా ఆశా కార్యకర్తలు సేవలందించారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలు, బాలింతలకు ఆరోగ్య సేవలు అందించడమే కాకుండా ఏఎన్ఎంలకు చేదోడు వాదోడుగా ఆరోగ్య సేవలలో పాలుపంచుకుంటున్నట్లు తెలిపారు. చాలీచాలని వేతనాలతో తమ కుటుంబాలు గడవడమే కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశా కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం కాలయాపన చేయకుండా తక్షణమే పరిష్కరించాలన్నారు. ఆశ కార్యకర్తలకు రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనంతో పాటు ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చౌట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు శాంతి, ఉపాధ్యక్షురాలు లావణ్య, కోశాధికారి సంధ్య, కార్యదర్శి మమత, సహ కారదర్శి లత, వేల్పూర్, భీంగల్ ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రాన్ని అందజేస్తున్న ఆశాలు

విద్యార్థుల సందేహాలు, సమస్యల పరిష్కారం కోసం

- పి.డి.ఎస్.యూ హెల్ప్ డెస్క్ ఏర్పాటు



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో ప్రవేశం కోసం వచ్చిన నూతన విద్యార్థుల సందేహాలు, సమస్యల పరిష్కారం కోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని పి.డి.ఎస్.యూ యూనివర్సిటీ అధ్యక్ష, కార్యదర్శులు వి.సంతోష్, జయంతి తెలిపారు. ఈ సందర్భంగా యూనివర్సిటీలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణం ముందు హెల్ప్ డెస్క్ పి.డి.ఎస్.యూ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ యూనివర్సిటీలో అడ్మిషన్ పొందిన విద్యార్థులు ఏదైనా సందేహాలు సమస్యలుంటే పి.డి.ఎస్.యూ విద్యార్థి సంఘాన్ని సంప్రదించాలని, సమస్యల పరిష్కారం కోసం నిత్యం కార్యకర్తలు అందుబాటులో ఉంటారని, దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు షెల్టర్ కల్పిస్తామని, యూనివర్సిటీలో అధికారులు నూతన విద్యార్థులకు సహకరించాలని కోరారు. సందేహాలు సమస్యలుంటే సంతోష్(9912252495), రవీందర్(7780605546), శివ సాయి(9966543250) నెంబర్లను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్, కోశాధికారి దేవిక, యూనివర్సిటీ నాయకులు రవీందర్, శివసాయి, సాయి కృష్ణ, మణికంఠ, అశ్విత్ తదితరులు పాల్గొన్నారు.

శివాజీ విగ్రహానికి స్థలం కేటాయించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-బోధన్

సాలూర మండలంలోని తగ్గెల్లి గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకై గ్రామంలో స్థలం కేటాయించాలని కోరుతూ మంగళవారం గ్రామ దళిత సంఘాల ఐక్య వేదిక నాయకులు పంచాయతీ కార్యదర్శి గంగమల్లయ్యకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొంతమంది అంబేద్కర్ విగ్రహం పక్కన ఇరుకైన స్థలంలో శివాజీ విగ్రహ ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. దాంతో భవిష్యత్తులో ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని కావున శివాజీ విగ్రహ నిర్మాణానికి ప్రత్యేకంగా విశాలమైన స్థలం కేటాయించాలని వారు కోరారు. శివాజీ విగ్రహ ఏర్పాటులో గ్రామస్థుల మధ్య వైషమ్యాలు పెంచేలా రాజకీయాలు చేయడం సమంజసం కాదని దళిత సంఘాల ఐక్య వేదిక నాయకులు పేర్కొన్నారు.

మండలానికి చేరిన బతుకమ్మ



బతుకమ్మ చీరలు

నవతెలంగాణ-మోర్తాడ్

దసరా బతుకమ్మ చీరలు మండల కేంద్రానికి మంగళవారం చేరుకున్నాయి. 33,000 చీరలకు గాను రెండు విడుతలుగా 25వేల చీరలు చేరినట్లు ఐకేపీ అధికారులు తెలిపారు. మహిళల కోసం పంపిణీ చేసే బతుకమ్మ చీరలు మరో రెండు రోజుల్లోగా గ్రామాల వారిగా పంపిణీ చేసి, లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. గ్రామాల వారీగా మహిళల సంఖ్య ప్రకారం చీరలను ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు పంపిణీ చేసి లబ్ధిదారులకు పంపిణీ జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

- ఎంపీపీ నల్ల సారిక హన్మంత్‌రెడ్డి
- సాఫీగా ధర్పల్లి సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-ధర్పల్లి

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఎంపీపీ నల్ల సారిక హన్మంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముందుగా వార్షిక ఆదాయం, గ్రామాల్లో గత మూడు నెలల్లో జరిగిన అభివృద్ధి, సమస్యలను ఆయాశాఖల అధికారులు సభాదృష్టికి తీసుకొచ్చారు. రైతు రుణమాఫీ కానివారికి ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ సరైన సమాధానం చెప్పడం లేదని సభ్యులు తెలిపారు. దీంతో మండల వ్యవసాయ అధికారి కల్పించుకుని తాను స్వయంగా వెళ్లి వివరాలను అందిస్తానని అన్నారు. అలాగే అకాలవర్షాలకు నష్టపోయిన రైతుల వివరాలు ప్రభుత్వానికి అందించినట్టు తెలిపారు. సుమారు మండలానికి కోటిన్నర వరకు నష్టపరిహారం రావాల్సి ఉందని టెక్నికల్ సమస్యతో ఆలస్యమవుతుందని తెలిపారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.. గ్రామాల్లో ఇటీవల మండలంలోని అన్ని గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, వాటి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తయ్యే విధంగా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మణ్, వైస్ ఎంపీపీ కల్లెడ నవీన్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ

ఆర్మూర్ ప్రజలే నా దేవుళ్లు

- ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

"నియోజకవర్గ ప్రజలే నా దేవుళ్ళు. వారి మాటే నాకు శిరోధార్యం. ఉద్యమ చరిత్ర తప్ప రాజకీయ నేపథ్యం లేనోడిని. రాజకీయ వనంలో మీరు నాటిన మొక్కను. మీ చల్లని ఒడిలో పెరిగిన బిడ్డను. మళ్లీ నన్ను దీవించి అధిక మెజారిటీతో గెలిపించండి" అని పీయూసీ చైర్మన్, ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. నమస్తే నవనాథపురం కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని 3వ వార్డ్ 'హౌసింగ్ బోర్డ్ కాలనీ'లో పెద్ద ఎత్తున నిర్వహించిన ప్రజా ఆశీర్వాద యాత్రలో ఆయన పాల్గొన్నారు. వార్డు మొత్తం కలియ పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి వార్డులోకి ప్రవేశించిన జీవన్ రెడ్డికి ప్రజలు డప్పు వాయిద్యాలు, మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. మహిళలు బోనాలతో జైజీవన్న అని నినదిస్తూ పాల్గొన్నారు. పూలమాలలు, శాలువాలతో గ్రామస్తులు, పలు కుల సంఘాలు, ప్రజా సంఘాల పెద్దలు జీవన్‌రెడ్డిని సత్కరించారు. "జై జీవనన్న, జైజై కేసీఆర్, జై తెలంగాణ", ఆర్మూర్ గడ్డ జీవనన్న అడ్డా" అన్న నినాదాలతో మూడో వార్డు మారుమోగింది. ఆయన ప్రతి ఒక్కరినీ పేరుపేరునా పలకరిస్తూ ప్రజల యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యలను ఆయన అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జీవన్‌రెడ్డి మాట్లాడుతూ 3వ వార్డు ప్రగతి నివేదికను ప్రజలకు విన్నవించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినీత పవన్, వైస్ చైర్మన్ షేక్ మున్నా, బి.ఆర్.ఎస్ పట్టణ అధ్యక్షులు పూజ నరేందర్, వనం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరం

- ఐదవరోజు ఈ పంచాయతీ శాంతియుత సమ్మె

నవతెలంగాణ-ఆర్మూర్

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నేటికీ 5 రోజుల నుంచి జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ (ఈ-పంచాయతీ), ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు అందరూ శాంతియుత సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం చాలా బాధాకరమని రాష్ట్ర ఈ-పంచాయతీ టెక్నికల్ వింగ్ అధ్యక్షులు ఏ.నరహరి అన్నారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా శాంతియుత సమ్మెకు కూర్చున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా స్థాయిలో పని చేస్తున్న ప్రాజెక్ట్ మేనేజర్లకు పేస్కేల్ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ అమలు చేసి ప్రత్యేక గ్రాంట్ ద్వారా వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, మహిళా ఉద్యోగులందరికి వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు కల్పించాలని ఉద్యోగులందరికి ఆరోగ్య బీమా కల్పించి, తమ ఆరోగ్య భద్రతను కల్పించాలని, ఉద్యోగులలో ఎవరైనా మరణిస్తే వారి కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకం కింద ఉద్యోగం కల్పించి, తమ కుటుంబాలను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కల్పించే అన్నీ వసతులను సహకారములను ఉద్యోగులకు కూడా వర్తింపచేయాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా టెక్నికల్ వింగ్ డివిజన్ ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు ప్రసాద్, సురేష్, అనిల్, కిరణ్, సతీష్, నితీష్, ప్రశాంత్‌కుమార్, రాజశేఖర్, రంజిత్, శివకుమార్, శ్రీను, ఉమా, సుజాత తదితరులు పాల్గొన్నారు.



సమ్మెలో పాల్గొన్న పంచాయతీ ఆపరేటర్లు

చలో ఇందిరపార్క్ పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-వర్ని

వికలాంగులందరికీ ఉచిత విద్యుత్, ప్రయాణ సౌకర్యం కల్పించాలని, వికలాంగుల పెన్షన్ రూ.10వేలకు పెంచాలని, ఇతర డిమాండ్ల కొరకు 9న ఇందిరాపార్కు వద్ద చేపట్టే మహాధర్నాను జయప్రదం చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పి.కవిత, రాములు పిలుపునిచ్చారు. మంగళవారం బోధన్ డివిజన్ పరిధిలో మహాధర్నా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగులు ఎదుర్కొంటున్న 39 సమస్యలపై వికలాంగుల డిక్లరేషన్ ప్రకటించామని, డిక్లరేషన్‌లో ఉన్న అంశాలను రాజకీయ పార్టీలు ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచాలని డిమాండ్ చేశారు. మహాధర్నాకు అన్ని రాజకీయ పార్టీల నాయకులను ఆహ్వానిస్తున్నామని అన్నారు. తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులకు 25000 ప్రత్యేక అలవెన్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ నియామకాల్లో వికలాంగుల రోస్టర్‌ను పది లోపు తగ్గించేందుకు స్టేట్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్‌ను సవరించాలని డిమాండ్ చేశారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో ఐదు శాతం వికలాంగుల కేటాయించాలని, జీవో నెంబర్ 1 ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ అసమర్థత మూలంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపుల్లో వికలాంగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని విమర్శించారు. గృహలక్ష్మి పథకంలో పెళ్లి కాని వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. నామినేటెడ్ పదవులలో వికలాంగులకు రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగులపై వేధింపులను అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని కోరారు. వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టే ధర్నాకు వికలాంగులు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పెరిక రాములు, ఎం.గంగాధర్, గోపాల్‌గౌడ్, నేహ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

బీడీ కార్మికులకు ఇంటి స్థలాలు కేటాయించాలి



వినతిపత్రాన్ని అందజేస్తున్న కార్మికులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని నీలా గ్రామానికి చెందిన ఇండ్లు లేని బీడీ కార్మికులకు ఇంటి స్థలాలను కేటాయించాలని తహసీల్దార్ రామచందర్‌కు మంగళవారం వినతిపత్రాన్ని అందజేశారు. గత కొన్ని ఏళ్ల కిందట ఇందిరమ్మ కాలనీలో చివరన తాము ఇంటి స్థలాలలో గుడిసెలు నిర్మించుకోగా, అప్పటి సర్పంచ్ మహమ్మద్ ఈసా కాలువ గట్టున ఇల్లు నిర్మించుకుంటే ఇంట్లోకి నీరు వస్తుందని, త్వరలో పోచమ్మ గుడి దగ్గర స్థలాన్ని కొనుగోలు చేశామని అక్కడ లేఅవుట్ కాగానే 10 మంది బీడీ కార్మికులకు ముందుగా స్థలాలు కేటాయిస్తానని చెప్పారని, ప్రస్తుతం ఆ స్థలంలో లేఅవుట్ అవుతున్నందున తమకు ఇంటి స్థలాలను కేటాయించాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎస్.కె.నసీర్, మండల కార్యదర్శి కమ్మరి లక్ష్మి, అంజనీ బాయ్, సక్కుల సంగీత, రాధా, సావిత్రి, సిద్ధ పోశెట్టి, ముల్కి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

సత్య సాయిబాబా సేవా భవనానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని హౌసింగ్ బోర్డ్‌లో గల సత్య సాయిబాబా సేవా సమితి భవన నిర్మాణానికి ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సేవా సమితి వారికి స్థలంతో పాటు మొదటి విడతగా రూ.10లక్షలు మంజూరు చేశారు. సత్య సాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే పూజలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీత పవన్, మున్సిపల్ వైస్ చైర్మన్ మున్ను భాయ్, వార్డు కౌన్సిలర్ ఇనగంటి వరలక్ష్మి లింబాద్రిగౌడ్, శాల ప్రసాద్, మాజీ వైస్ చైర్మన్ లింగాగౌడ్, పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్, బీఆర్ఎస్ నాయకుడు ఖాందేష్ శ్రీనివాస్, పండిత్ ప్రేమ్, సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్, సత్యసాయి సేవాసమితి కన్వీనర్ గజానన రాజేశ్వర్, సాయి భక్తులు మహవీర్ చౌల్ గంగా మోహన్, రామ్‌కిషన్, చౌల్ కుసుమ, జయశ్రీ, శ్రీదేవి, మమత, మానస, సంజన, సత్యసాయి యూత్ సభ్యులు శ్రీనివాస్, నరేష్, శ్రీధర్, శ్రీకాంత్, బాలవికాస్ విద్యార్థులు, సాయి భక్తులు పాల్గొన్నారు.

యాదవ వధూవరుల వివాహ పరిచయ వేదికను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న మహేష్ యాదవ్

నవతెలంగాణ-ముప్కాల్

యాదవ వధూవరుల వివాహ పరిచయ వేదికను విజయవంతం చేయాలని యాదవ సంఘం జిల్లా కోశాధికారి కట్ట మహేష్ యాదవ్ కోరారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 15న ముప్కాల్ మండల కేంద్రంలోని జీఎస్ఆర్ గార్డెన్‌లో వివాహ వధూవరుల పరిచయ వేదికను ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లా నలుమూలల ఉన్న యాదవులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వచ్చే వారి సౌకర్యార్థం భోజన వసతి కల్పిస్తున్నట్లు చెప్పారు. 10వ తేదీలోపు వధూవరుల కుటుంబసభ్యులు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ కోరకు 9010787050, 9912398898, 9440360416, 9398373131 నెంబర్లను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు గోల్కొండ మహేష్ యాదవ్, చింతాల గంగాధర్ యాదవ్, ఏట్టెం మహేష్ యాదవ్, గడ్డం సాయన్న యాదవ్, సాగర్ యాదవ్, రాజమల్లు యాదవ్, మెరుగు సురేష్ యాదవ్, నరేంధర్ యాదవ్ తదితరులు ఉన్నారు.

రెగ్యులర్ చేయాలి



నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. తెలంగాణ యూనివర్సిటీలో గల అంబేద్కర్ చౌరస్తా వద్ద వారు 13వ రోజు చెవిలో పువ్వులు పెట్టుకొని మంగళవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు బట్టు సురేష్ మాట్లాడుతూ సీఎం కెసిఆర్ ప్రకటనలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ప్రస్తావన లేకపోవడం శోచనీయమని అన్నారు. గతంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని అమలు చేసి యూనివర్సిటీలో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేసి వాళ్ళ జీవితాల్లో వెలుగు నింపే విధంగా చూసే బాధ్యత ముఖ్యమంత్రి కేసిఆర్‌పై ఉందన్నారు. తమ డిమాండ్లు నెరవేర్చకపోతే వచ్చేనెల 7 నుంచి నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్యదర్శి బికోజీ, రామకృష్ణ, నరేష్, సతీష్, సుధీర్, ప్రేమ్‌కుమార్, తిరుపతి, గంగాధర్, నవ్య, మౌనిక, మంజుల, సవిత, సిత, సునీత, గులాబ్, సాయి, విజయ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.